

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 24 ఫిబ్రవరి 2022 సంపుటి : 03 సంచిక : 170 పేజీలు : 4 వెల : రూ 3-00

## అశ్రునయనాలతో మంత్రి గౌతమ్‌రెడ్డికి తుది వీడ్కోలు





నెల్లూరు: అశ్రునయనాల మధ్య మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. ఉదయగిరిలోని మేకపాటి ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. సీఎం వైఎస్ జగన్, మంత్రులు, కుటుంబ సభ్యులు, వేలాదిగా తరలి వచ్చిన అభిమానుల అశ్రునయనాలతో మంత్రి గౌతమ్‌రెడ్డికి తుది వీడ్కోలు పలికారు. మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అంత్యక్రియల్లో సీఎం వైఎస్ జగన్ దంపతులు పాల్గొన్నారు. అభిమాన నేతను కడసారి చూసేందుకు అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. ఉదయగిరిలోని









మేకపాటి ఇంజనీరింగ్ కాలేజ్ వద్దకు సీఎం జగన్ దంపతులు చేరుకున్నారు. మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉదయగిరి చేరుకున్నారు. దివంగత నేత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అంతక్రియల్లో పాల్గొనేందుకు ఉదయగిరి వెళ్తున్న ముఖ్యమంత్రిప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఉదయగిరికి ప్రయాణం అయిన సీఎంసీఎంని కడప విమానాశ్రయంలో కలిసిన జిల్లా కలెక్టర్ విజయరామ రాజు, ఎస్పీ అన్బురాజన్అంతక్రియల్లో పాల్గొన్న అనంతరం తిరిగి కడపకు రానున్న ముఖ్యమంత్రికడప విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, భారతమ్మ, వైవీ సుబ్బారెడ్డిఉదయగిరి చేరుకున్న మేకపాటి గౌతమ్ రెడ్డి అంతిమయాత్రకాసేపట్లో మేకపాటి ఇంజనీరింగ్ కళాశాల వద్ద గౌతమ్‌రెడ్డి అంత్యక్రియలు గన్నవరం నుండి కడప ఎయిర్ పోర్ట్‌కు బయలుదేరారు. తాడేపల్లి నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దంపతులు, వైవీ సుబ్బారెడ్డి స్వగ్రామం బ్రాహ్మణపల్లికి చేరుకున్న మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి అంతిమయాత్ర మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి అంతిమ యాత్ర డీసీ పల్లికి చేరుకుంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు గౌతమ్‌రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. జనసంద్రం మధ్య, వందలాది వాహనాలతో అంతిమయాత్ర కొనసాగుతోంది. గౌతమ్‌రెడ్డి అంతిమ యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్నారు. ఆత్మకూరు నెల్లూరు పాలెం సెంటర్ చేరుకొన్న మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి అంతిమ యాత్ర అభిమాన నేత భౌతిక ఖాయాన్ని చూసి కన్నీటి పర్యంతమైన ఆత్మకూరు వాసులు పెద్దఎత్తున తరలివచ్చి నివాళులు అర్పించి అంతిమ వీడ్కోలు పలికిన అభిమానులఆత్మకూరు నియోజకవర్గంలోకి అడుగుపెట్టిన మంత్రి మేకపాటి గౌతం రెడ్డి అంతిమయాత్ర గ్రామగ్రామాన రోడ్డుపై బారులు తీరి అశ్రునయనాలతో నివాళులు అర్పిస్తున్న అభిమానులు?మనసుపొరలను చీల్చుకుని అదుముకున్నా ఉబికి వచ్చే కన్నీటి మధ్య అశ్రునయనాలతో నివాళి అర్పిస్తున్న ప్రజలు?జోహార్ మంత్రి మేకపాటి, మెట్ట ప్రాంత ముద్దుబిడ్డ అమర్ రహే, అన్నా గౌతమన్నా అంటూ నినాదాలుదివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అంతిమయాత్రను చివరి జ్ఞాపకంగా తమ సెల్ఫోన్లో బంధించుకుంటున్న యువతీయువకులుమంత్రి మేకపాటి భౌతికకాయానికి జనసంద్రం మధ్య జరుగుతున్న అంతిమయాత్రఅంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు ,ఎమ్మెల్యేలు,ఎంపీలు, రాజకీయ ప్రముఖులు మీడియాతో పాటు ఓపెన్ టాప్ ఎక్కి అంతిమ యాత్రలో పాల్గొన్న మంత్రి పేర్ని నాని జొన్నవాడ మీదగా బుచ్చిరెడ్డిపాలెం, సంగం, నెల్లూరు పాలెం, బ్రాహ్మణపల్లి, నందిపాడు మీదుగా ఉదయగిరి వరకు కొనసాగనున్న మేకపాటి అంతిమయాత్రవందలాది వాహనాలతో భారీగా కొనసాగుతున్న మేకపాటి గౌతమ్ రెడ్డి అంతిమయాత్ర నెల్లూరులోని మేకపాటి నివాసం నుంచి ఉదయం 6 గంటలకు










అంతిమయాత్ర ప్రారంభమైంది. జొన్నవాడ మీదుగా బుచ్చి, సంగం, నెల్లూరుపాళెం, మర్రిపాడు, బద్వేలు సరిహద్దు జాతీయ రహదారి నుంచి బ్రాహ్మణపల్లి, కృష్ణాపురం, నందిపాడు మీదుగా ఉదయగిరికి చేరుకుంటుంది. ఉదయగిరిలోని మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ (మెరిట్స్) ఆవరణలో ఉదయం 11.30 గంటలకు అంత్యక్రియలు నిర్వహిస్తారు. గంధపు చెక్కలతో మంత్రి పార్థివదేహాన్ని దహనం చేస్తారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్, కలెక్టర్ చక్రధర్‌బాబు అక్కడకు చేరుకుని ఏర్పాట్లు పూర్తి చేశారు. అంత్యక్రియలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో హెలిప్యాడ్‌ను పరిశీలించారు. గుంటూరు ఐజీ త్రివిక్రమ్‌వర్మ, ఎస్పీ విజయారావు పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలువురు ప్రముఖులతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఉదయగిరిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టారు.

## ఆఫ్‌లైన్ పరీక్షల రద్దు కోరుతూ వేసిన పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: అన్ని రాష్ట్రాల బోర్డులు, సీబీఎస్‌సీ, ఐసీఎస్ఈ, ఎన్ఐఓఎస్‌లు నిర్వహించే పది, పన్నెండో తరగతుల ఆఫ్‌లైన్ పరీక్షల (2022) రద్దు కోరుతూ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం నాడు తోసిపుచ్చింది. ఇలాంటి పిటిషన్లన్నీ తప్పుదారి పట్టిస్తాయని, విద్యార్థులు తప్పుగా ఆశలు పెట్టుకునే అవకాశాలకు తావిస్తాయని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. దీనిపై అధికారు లలను ఒక నిర్ణయం తీసుకోనీయండని, ఆ తర్వాతే ఉత్తర్వులను సవాలు చేసే వీలుంటుందని న్యాయమూర్తి ఏ.ఎం.ఖాన్వి ల్కర్ అన్నారు. ఇది ఎలాంటి ప్రయోజనాల వాజ్యమని ధర్మాసనం ప్రశ్నిస్తూ, దీనిపై ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేమని స్పష్టం చేసింది. పరీక్షలపై అధికారులు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోనందున దీనిపై 'ప్రీమెచ్యూర్' పిటిషన్ వేయడం సరికాదని, నిబంధనలకు, చట్టానికి భిన్నంగా ఒకవేళ నిర్ణయం ఉందని అనిపిస్తే పిటిషనర్ దానిని సవాలు చేయవచ్చని బెంచ్ పేర్కొంది. ''ఇది ఇక్కడితో ఆపండి. మరోసారి రాకండి. అలా చేస్తే కోర్టు ఖర్చులు కూడా భరిం చాల్సి వస్తుంది. విద్యార్థులు, అధికారు లను వాళ్ల ని వాళ్లను చేయనీయండి. ఇలాంటి పిల్‌లు వేయవద్దు" అని తెలిపింది. ఈ పిటిషన్‌ను తక్షణం లిస్టింగ్ చేయా లంటూ భారత ప్రధాన న్యాయ మూర్తి ఎన్.వి.రమణ సారథ్యంలోని బెంచ్ ముందు సోమవారం ఈ పిటిషన్ వేశారు. కోవిడ్ మహమ్మారిని దృష్టిలో ఉంచుకుని ఫిజికల్ ఎగ్జామ్స్ నిర్వహిం చరాదని సీజేఐ సారథ్యంలోని బెంచ్‌ను కౌన్సిల్ కోరారు. దీంతో జస్టిస్ ఖాన్విల్కర్ సారథ్యంలోని బెంచ్ ముందుకు పిటిషన్ వచ్చింది

## జగనన్న పాలనకు 1000 రోజులు



శ్రీకాకుళం: 'జనానికి మేలు చేయాలన్న మనస్తత్వం ఉండాలి. అనుకునేదానిని ఆచరణలో పెట్టాలన్న పట్టుదల అణువణువునా జ్వలించాలి. కార్యాచరణ ప్రణాళికపై స్పష్టత కుదరాలి. అడుగు ముందుకేయాలన్న ఆరాటం అంతరంగంలో అలలా వెల్లువెత్తాలి. ఇన్ని కలగలిస్తేనే ఓ పాలకుడి వల్ల ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది.' పై లక్షణాల్ని పుణికిపుచ్చుకున్న నాయకుడే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. ముఖ్యమంత్రిగా ఆయన ప్రమాణ స్వీకారం చేసి నేటికి 1000 రోజులైంది. ఈ వెయ్యి రోజుల పాలనలో సిక్కోలుపై సంక్షేమ పథకాల జల్లు కురిసింది. కోవిడ్ సమయంలోనూ ఏ పథకాన్నీ ఆపకుండా కొనసాగించారు. జిల్లాలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. విద్య, వైద్య పరంగా ముందుకు తీసుకెళ్తున్నారు. కిడ్నీ వ్యాధులు అధికంగా ప్రబలుతున్న ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాలకు వీలుగా పలాసలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, ఇందుకు అనుసంధానంగా కిడ్నీ వ్యాధుల రీసెర్చ్ సెంటర్, అతిపెద్ద డయాలసిస్ సెంటర్‌ను మంజూరు చేశారు. ఇప్పుడా పనులు జోరుగా సాగుతున్నాయి. సీతంపేటలో రూ.49 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి మంజూరు చేశారు. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధులకు ప్రధాన కారణం తాగునీరుగా భావిస్తున్న నేపథ్యంలో ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలో ని ఏడు మండలాలకు ఇంటింటికీ మంచినీటిని కుళాయిల ద్వారా నిరంతరం అందించేలా ప్రత్యేక ప్రాజెక్టును మంజూరు చేశారు. ఇందుకోసం రూ.700 కోట్ల వ్యయంతో పనులు చేపడుతున్నారు. ఆరోగ్యశ్రీ పథకంతో పాటు ? నాడు?నేడు కింద 83 ఆస్పత్రులను అభివృద్ధి చేశారు. పాతపట్నం 50 పడకల సామాజిక ఆస్పత్రిని రూ.4.2కోట్లతో, జొన్నవలస ఆస్పత్రిని రూ.2.45కోట్లతో, లావేరులో రూ.1.20 కోట్లతో, సోంపేట సామాజిక ఆస్పత్రిని రూ. 4.60కోట్లతో, బారువ సామాజిక ఆస్పత్రిని రూ.5.60కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. జిల్లాలో వైఎస్సార్ చేయూత కింద 45 ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ కులాల మహిళలకు ఒక్కో ఏడాదికి రూ.18,750 చొప్పున 10,309 మందికి అందజేస్తున్నారు. వైఎస్సార్ ఆసరా కింద డ్వాక్రా సంఘాలు గత ఎన్నికల ముందు తీసుకున్న రుణాన్ని ప్రభుత్వమే తిరిగి చెల్లిస్తోంది. 51,764 సంఘాల్లోని 5,71,369 మందికిరూ.1508.71కోట్లు చెల్లిస్తోంది. ఇప్పటికే రెండు విడతల రుణ మొత్తాన్ని మహిళల ఖాతాలకు జమ చేసింది. వైఎస్సార్ సున్నా వడ్డీ కింద బ్యాంకుల నుంచి డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలపై పడిన వడ్డీ తిరిగి చెల్లించే కార్యక్రమం కింద 2020లో 48,634 సంఘాల్లోని 5,48,723 మందికి రూ.31.68కోట్లు, రెండో విడత కింద 53,950 సంఘాలకు రూ.31.92కోట్లు చెల్లించింది. భావనపాడులో రూ.3200కోట్లతో పోర్టు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే బుడగట్లపాలెంకు రూ. 332కోట్లతో ఫిషింగ్ హార్బర్ మంజూరు చేశారు. మంచినీళ్లపేటలో జెట్టీ నిర్మాణం చేపడుతున్నారు. మత్స్యకార భరోసా, డీజిల్ సబ్సిడీ అందజేస్తున్నారు. జగనన్న అమ్మఒడి కింద 2020లో 2,41,562 మందికి రూ.362.34కోట్లు, 2021లో 3,48,331 మందికి రూ.487.86కోట్లు చెల్లించింది. నాడు?నేడు కింద పాఠశాలలను అభివృద్ధి చేస్తోంది. జగనన్న విద్యా కానుక కింద 2020లో 2,49,405మందికి, 2021లో 2,74,509 మందికి కిట్లు పంపిణీ చేసింది.

## వైసీపీ నేతలు చెప్పే అబద్ధాలకు ఏం చేయాలి?:లోకేష్



అమరావతి: అయ్యన్నపాత్రుడు వాస్తవాలు మాట్లాడితేనే కేసులు పెట్టి అరెస్ట్ చేయడానికి పోలీసులు వచ్చారని... మరి వైసీపీ నేతలు చెప్పే అబద్ధాలకు ఏం చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ప్రశ్నించారు. వైసీపీ నేతల బూతులు పోలీసులకు వినసొంపుగా ఉన్నాయని మండిపడ్డారు. వైసీపీ నేతల వ్యాఖ్యలపై కేసులు పెడితే కనీసం స్పందించని పోలీసులు.. జిల్లాలు దాటి మరీ టీడీపీ నేతలను అరెస్ట్ చేయడానికి వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే రాజారెడ్డి రాజ్యాంగం ప్రత్యేకత లోకేష్ వ్యాఖ్యానించారు.

## సీబీఐ అధికారి రామ్‌సింగ్‌పై కేసులో హైకోర్టు స్టే

అమరావతి: వైఎస్ వివేకా హత్య కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారి రామ్‌సింగ్‌పై నమోదు చేసిన కేసులో ఏపీ హైకోర్టు స్టే ఇచ్చింది. కడప కోర్టు ఆదేశాల మేరకు రామ్‌సింగ్‌పై ఏపీ పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో హైకోర్టును సీబీఐ బుధవారం ఆశ్రయించింది. దర్యాప్తు అధికారిపై కేసు నమోదు చేయడం




పట్ల సీబీఐ న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ అనంతరం తదనంతర చర్యలన్నింటిపై హైకోర్టు స్టే ఇచ్చింది. అధికారిపై ఎటువంటి చర్యలు చేపట్టవద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## కేంద్రం బడ్జెట్‌పై విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి: సోమువీర్రాజు



విజయవాడ: కేంద్రం బడ్జెట్‌పై విపక్షాలు విమర్శలు చేస్తున్నాయని, అందుకే మేధావులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఏపీ విభజన జరిగాక రాష్ట్రానికి దిశ, దశ లేకుండా పోయింద న్నారు. 13 జిల్లాల్లో ఉన్న వనరులు, సముద్ర తీర ప్రాంతాలను వినియోగిం చుకోవాల న్నారు. ఏపీకి కేంద్రమంత్రి నితిన్ గడ్కరి రూ. 3 లక్షల కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధం అని ప్రకటించాం న్నారు. ఏపీని పాలించిన గత, ప్రస్తుత పాలకులు అంచనాలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిని సరైన మార్గంలో తీసుకెళ్లలేదని, అనవసర అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర అభివృద్ధి లేకుండా చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. నిర్మాణాత్మకమైన ఆలోచనలు చేయకపోవడం రాష్ట్ర అభివృద్ధికి అరిష్టని సోము వీర్రాజు అన్నారు. రాజధానిని ఐదేళ్లలో చంద్రబాబు కట్టలేదని, అధికారంలోకి వస్తే రాజధాని నిర్మిస్తానని చెప్పిన జగన్.. అసలు రాజధానే లేకుండా చేశారని దుయ్యబట్టారు. ప్రజలను కూడా రాజధాని విషయంలో అయోమయంలోకి నెట్టారన్నారు. రాష్ట్రంలో పరిస్థితిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇది ఒక్క మోదీ సారథ్యంలోని బీజేపీకే సాధ్యమని అన్నారు. ప్రజలు కూడా ఆలోచన చేసి కుటుంబ పాలకులకు బుద్ధి చెప్పాలని సోము వీర్రాజు పిలుపు ఇచ్చారు

## మోదీ నిర్ణయంతోనే ఆజాదీ కా అమృత్ మహోత్సవ్: జీవీఎల్

విజయవాడ: ప్రధాని మోదీ నిర్ణయంతో దేశంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ జరుగుతోందని రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నగరంలో ఎగ్జిబిషన్‌ను డీఆర్డీఓ ఏర్పాటు చేసింది. డీఆర్డీఓ అధికారులు పలు క్షిపణులను ప్రదర్శనలో ఉంచారు. ఈ ప్రదర్శనను జీవీఎల్ తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం నిర్వహించే పలు సంస్థలు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నాయన్నారు. డీఆర్డీఓ పదహారు సెంటర్లలో ప్రదర్శనలు నిర్వహిస్తోందన్నారు. డీఆర్డీఓ నుంచీ తయారయిన పలు మిసైళ్ళను ప్రదర్శనకు ఉంచారన్నారు. ఈ ప్రదర్శనను విద్యార్థులు తిలకించి విజ్ఞానాన్ని పెంచుకోవాలని ఆయన అన్నారు.



# సంపాదకీయం

గురువారం 24 ఫిబ్రవరి 2022

## మళ్లీ తెలుగువారి నాయకత్వమేనా

రాజకీయాల్లో ఎప్పుడు ఏదైనా జరగవచ్చు. శాశ్వత మిత్రత్వం శాశ్వత శత్రుత్వం అంటూ ఉండదు. శత్రువులు మిత్రులుగా మారవచ్చు. మిత్రులు శత్రువులుగా దూరం కావొచ్చు. వారంతా జట్టు కట్టి ప్రత్యర్థులకు చుక్కలు చూపించడం మనం చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు భారత యవనికపై మరో కొత్త ఫ్రంట్ రానుంది. నానాజాతి సమితిలా అంతా ఫ్రంట్ కట్టే ఆలోచన సాగుతోంది. అయితే అది అసలు ఎంత వరకు జట్టు కదుతుంది. దాని మనుగడ ఎలా ఉంటుంది. ఏంటనేది ఆసక్తికరంగా మారింది. ఈ కొత్త ఫ్రంట్ కు నాయకత్వం వహించనుంది ఎవరు..ఏంటనేది మార్చి 3న వారణాసిలో జరిగే ర్యాలీ తర్వాత తేలనుంది. తృణమూల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారణాసిలో జరిగే ఈ ర్యాలీకి బీజేపీయేతర పార్టీలన్నింటినీ ఆహ్వానిస్తున్నారు సిఎం మమతా బెనర్జీ. ఆ మీటింగ్ తర్వాతనే కొత్త కూటమి పై క్లారిటీ రానుంది. ఈ ర్యాలీకి వచ్చే వారెవరు.. దూరంగా ఉండేదెవరు..రాకపోయినా మద్దతు పలికేదెవరు అనేది చర్చనీయాంశమైందిజాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర మూములుది కాదు. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబునాయుడులు వివిధ ఫ్రంట్ లకు నాయకత్వం వహించారు. ఇప్పుడు తెలంగాణ సిఎం కేసీఆర్ నాయకత్వం వహించే ఛాన్స్ ఉంది. అయితే ఈ కూటమిలో కాంగ్రెస్ ఉండకూడదని కేసీఆర్ ప్రతిపాదన పెట్టడం హాట్ టాపిక్కైంది. మహారాష్ట్ర సిఎం ఉద్దవ్ థాక్రే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ లను కలిసి ఇదే ప్రతిపాదన తెచ్చారు కేసీఆర్. కాంగ్రెస్ టెంట్ లేకుండా జాతీయ ఫ్రంట్ సాధ్యమేనా అని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ అంటున్న మాట. గతంలో మమతా బెనర్జీ ఇదే ప్రతిపాదన తెచ్చినా కాదంది శివసేన. శివసేన, డిఎంకే, ఆర్జేడీలు కాంగ్రెస్ తోనే కలిసి ఉన్నాయి. ఆ పార్టీలు లేకుండా కొత్త ఫ్రంట్ నిలుస్తుందా అనేది అనుమానమే.బంగారు తెలంగాణను ఎలా తయారు చేసుకున్నామో..బంగారు భారతదేశాన్ని తయారు చేస్తానంటున్నారు కేసీఆర్. అమెరికా లాంటి దేశాలు భారత్ కు వచ్చేలా చూద్దామంటున్నారు గులాబీ బాస్. దేశంలోని ప్రాంతీయ శక్తులన్నింటినీ కలిపి బీజేపీకి వ్యతిరేకంగా పని చేస్తామంటోంది టీఆర్ఎస్. అయితే తుక్కుడే గ్యాంగ్ తో కలిసి పనిచేసి కేసీఆర్ ఏం సాధించలేరు. దేశ ఐక్యతకు భంగం కలిగించడం మినహా అంటున్నారు బీజేపీ నేతలు. కేసీఆర్ పని తీరు మాకు బాగా నచ్చింది. తెలంగాణలో రైతు బంధు పై మహారాష్ట్ర సర్కార్ ఆసక్తి చూపిస్తుంది. రైతు బంధు పెట్టాలని తెలంగాణ సరిహద్దు ఉన్న మహారాష్ట్ర ప్రాంత రైతులు మమ్ములను ఇబ్బంది పెడుతున్నారని ఉద్దవ్ థాక్రే చెబుతున్న తీరు చర్చనీయాంశమైంది. కానీ అదే సమయంలో యాంటీ నేషనల్ గా ముద్ర పడ్డ నటుడు ప్రకాష్ రాజ్ వంటి వారిని కేసీఆర్ తనతో తీసుకెళ్లడం పై భిన్నాభిప్రాయాలు వ్యక్తవుతున్నాయి. కేసీఆర్ నాయకత్వాన్ని మమతా, స్టాలిన్, శరద్ పవార్, ఉద్ధావ్ థాక్రే, లెఫ్ట్ పార్టీలు స్వాగతిస్తున్నాయి. కానీ కలివిడిగా విడి విడిగా ఉండే ఈ పార్టీలు చివరి వరకు సహకరిస్తాయా. ఎంత వరకు నిలబడతాయనేది సందేహాస్పదమే. దేశంలో బీజేపీ కూటమి లేకపోతే కాంగ్రెస్ కూటమి ఈ రెండే ఉన్నాయి. ఈ నేపథ్యంలో గతంలో వచ్చిన కూటములను ఒక్కసారి పరిశీలించే ప్రయత్నం చేద్దాం. 1977 జనతా పార్టీ ఆధ్వర్యంలో మొరార్జీ దేశాయ్ నాయకత్వంలో కూటమి ఏర్పాటైంది. పేరు పెట్టని కూటమిని జనతా ఫ్రంట్ అని పిలిచేవాళు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి మొరార్జీదేశాయ్ ను ప్రధానిని చేసింది. కూటమిలో లుకలుకలు రావడంతో మధ్యలోనే కూటమి విచ్ఛిన్నమైంది. కాంగ్రెస్ ప్రాధ్భలమే ఇందుకు కారణమే వాదనలేకపోలేదు.జనతాదళ్ నేతృత్వంలో రాజకీయ పార్టీల సంకీర్ణ కూటమి ఏర్పడింది. 1998, 1990 మధ్యకాలంలో ఎన్టీ. రామారావు నాయకత్వంలో జాతీయ ఫ్రంట్ అధ్యక్షుడి ఉండగా, విపిఖ. సింగ్ కన్వీనర్గా కొనసాగారు. సంకీర్ణ ప్రధానమంత్రిగా తొలిగా విపిఖ. సింగ్ ఆ తర్వాత చంద్ర శేఖర్ అధికారంలోకి కొనసాగారు. అప్పుడు జనతాదళ్, టీడీపీ, టిడిఎంకే, అసోం గణ పరిషత్, ఇండియన్ కాంగ్రెస్ (సోషలిస్ట్) వంటి పార్టీలున్నాయి. వీరికి బయటి నుంచి లెఫ్ట్ ఫ్రంట్ మద్దతు పలికింది. 1991లో జార్ఖండ్ ముక్తి మోర్చా ఫ్రంట్లో భాగమైంది. 1995లో టీడీపీ చీలి ఒక వర్గం ఎన్.టి.రామారావుతో మరో వర్గం చంద్రబాబు నాయుడు వైపు మొగ్గు చూపింది. 1996 లోక్సభ ఎన్నికలకు ముందు ఫ్రంట్ కూలిపోయింది. 1996లో ఎన్టీఆర్ చనిపోయాక వామపక్షాలు చంద్రబాబు నాయుడుతో పొత్తు పెట్టుకోగా, జనతాదళ్ లక్ష్మీపార్వతికి అండగా నిలిచింది.1996లో జరిగిన ఎన్నికల్లో బీజేపీకి 161 సీట్లు వచ్చాయి. ఫలితంగా వాజ్పేయి ప్రధానమంత్రి అయ్యారు. 13 రోజుల తరువాత మెజార్టీ నిరూపించుకోలేక ఆ ప్రభుత్వం పడిపోయింది. కాంగ్రెస్ కు 140 సీట్లున్నా ఫ్రంట్ కు నాయకత్వం వహించడానికి నిరాకరించింది. కాంగ్రెస్, సీపీఎం మద్దతుతో వీపీ సింగ్, జ్యోతిబసు, లాలూ ప్రసాద్ యాదవ్, ములాయం సింగ్ యాదవ్, జీకే మూపనార్, కరుణానిధిలకు అవకాశం వచ్చినా వినియోగించుకోలేదు. జనతాదళ్, ఎస్పీ, డిఎంకే, టీడీపీ, అసోం గణపరిషత్, ఆల్ ఇండియా ఇందిరా కాంగ్రెస్ (తివారీ), లెఫ్ట్ ఫ్రంట్ (4 పార్టీలు), తమిళ్ మానిలా కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీలతో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పడింది. 1996- 1998 మధ్య రెండు సార్లు ప్రభుత్వా లను ఏర్పాటు చేసింది.తొలిగా ప్రధానిగా జనతాదళ్ నుండి దేవెగౌడ, ఆ తర్వాత గుజ్రాల్ లు పని చేసారు.

# వ్యవసాయ శాఖను ప్రక్షాళన చేయకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదు...

### గాలి చంద్ర ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.......

కడప ఫిబ్రవరి 23 వ్యవసాయ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టి ప్రక్షాళన చేయకపోతేయూ తగిన మూల్యం చెల్లించక తప్పదని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు.బుధవారం స్థానిక ఎద్దుల ఈశ్వరరెడ్డి హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాలు ఎరువులు పురుగు మందుల డీలర్ ల నుండి భారీ ఎత్తున ముడుపులు తీసుకుంటూ ఇవ్వని వారిపై ఒత్తిళ్ళు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఇటీవల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపో గా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విచారణ అధికారినీ నియమిస్తే విచారణ అధికారి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి సమక్షంలోనే డీలర్లను విచారించడం విచారకరమన్నారు. వ్యవసాయ అధికారులు సమయపాలన పాటించకుండా ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.పాలక ప్రభుత్వాలు ఈ పంట నమోదు ప్రాతిపదికగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్న నేపథ్యంలో వ్యవసాయ అధికారులు మాత్రం అందుకు తగ్గట్టు నమోదు చేయడం లేదన్నారురైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు పురుగుమందులను అందుబాటులోకి తెచ్చేందుకు పర్యవేక్షించాల్సిన బాధ్యతను విస్మరించి మామూళ్ల మత్తులో జోగుతున్న రని వారు తీవ్రంగా విమర్శించారు.పంటల సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సులు, పొలంబడి మొక్కుబడిగా చేపట్టి నిధులు కాజేయడానికి లెక్కలు రాసుకుంటున్నారు అని ఆరోపించారుఇబ్బడిముబ్బడిగా నకిలీ విత్తనాలు, నిషేధిత పురుగుమందులు అమ్ముతున్న డీలర్లపై చర్యలు తీసుకోకుండా స్టాక్ రిజిస్టర్ మెయింటెనెన్స్ పరిశీలన పేరుతో వసూళ్లకు పాల్పడుతూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నాడు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా వ్యవసాయాధికారులు వైఖరి మార్చుకుని అక్రమాలను అరికట్టి ప్రక్షాళన గావించకపొతే ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ శివ శంకర్ రెడ్డి పి.చంద్రశేఖర్ రెడ్డి మేకల జయన్న తదితరులు పాల్గొన్నారు.

# కవలల సందడి

విశాఖపట్నం కవలలు కొంతమంది కనిపిస్తే వారిని గుర్తుపట్టలేం. కానీ కళ్ల ముందు ఇరవై ముప్పై మంది కనిపిస్తే వారిని గుర్తు పట్టడం ఇంకా కష్టం. రోజూ చూసేవారిని సైతం అంత ఈజీగా గుర్తుపట్టలేం. అలాంటిది ఒకే ఫ్రేమ్ లో 30 కు పైగా కవల జంటలు? ఒకే చోట చేరితే ఆ కన్ఫ్యూజన్ మాములుగా ఉండదు. చూడటానికి రెండు కళ్లూ సరిపోవు. అలాంటి అద్భుత దృశ్యమే విశాఖలో కనువిందు చేసింది. ప్రపంచ కవలల దినోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ట్విన్స్ ఒకే దగ్గరకు చేరి సందడి చేసారు..ఈ బొమ్మనా బ్రదర్స్., చందన సిస్టర్స్ చేసిన ఆ హంగామా అంతా ఇంతా కాదు. వారంతా దేవుడు చేసిన మనుషులు. మనుషులను పోలిన మనుషులు ఈ సృష్టిలో ఏడుగురు ఉంటారని మన పెద్దలు చెప్తుంటారు. ఇది కనిపెట్టడం చాలా అరుదు.. అలాగే ఏదైనా ఊరిలోనో, ఇంటిలోనో కవలలు ఉంటే వారిని చూసి ఆశ్చర్యానికి గురవ్వడమే కాకుండా ఎంతో సంబరపడిపోతుంటాం. ఎందుకంటే ఒకే పోలికలతో అచ్చుగుద్దినట్టు జన్మించడం ఓ విధంగా దేవుడిచ్చిన వరమనే చెప్పుకోవాలి. అలాంటి వారికోసం ఫిబ్రవరి 22 న ప్రపంచ కవలల దినోత్సవంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఏపీతో పాటు తెలంగాణాలో ఉన్న కవలలు ఒకే వేదికపై కలవాలనుకున్నారు. అయితే దానికోసం శ్రీకాకుళం జిల్లాకు చెందిన రామ్ లక్ష్మణ్ అనే ట్విన్ బ్రదర్స్ ముందుకొచ్చారు. వారు ఓ వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి రెండు రాష్ట్రాలలో ఉన్న కవలలను గుర్తించి వారిని కలుపుకున్నారు.ఆటపాటలతో, డ్యాన్స్ లతో, వెరైటీ వెరైటీ గేమ్స్ లను కండక్ట్ చేసి ఎంజాయ్ చేసారు. తమలాగే ఈ ప్రపంచంలో ఇంతమంది కవలలు ఉన్నారా అని తెగ సంబరపడిపోయారు. విద్యార్థులు, చిన్నారులు, గృహిణులు, ఉద్యోగులు వీరంతా ఈ కవలలులో ఉన్నారు. ఈ రోజుని ఓ పండగలా జరుపుకున్నామని తెలిపారు.. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ ఎంజాయ్ చేశారు. అంతేకాదు కవలలుగా తాము ఎదుర్కొంటున్న ఘటనలు, సరదా సన్నివేశాల వంటివి షేర్ చేసుకున్నారు.ఈ కవలల్ని చూడడానికి రెండు కళ్ళు సరిపోలేదంటున్నారు సందర్శకులు, మిత్రులు.

# 2026వ సంవత్సరానికల్లా భారత్‌లో 100 కోట్లకు చేరుకానున్న స్మార్ట్ ఫోన్ యూజర్లు




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23భారత్‌లో స్మార్ట్ ఫోన్ యూజర్ల సంఖ్య 2026వ సంవత్సరానికల్లా 100 కోట్లకు చేరుతుందని కన్సల్టింగ్ సంస్థ డెలాయిట్ అంచనా వేసింది. ఇంటర్నెట్ ఎనేబుల్డ్ ఫోన్ల విక్రయాలు గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతుందని ప్రపంచంలో రెండో పెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా భారత్ ఆవిర్భవిస్తుందని తమ అధ్యయనంలో తేలినట్టు డెలాయిట్ పేర్కొంది. 2021లో ఇండియాలో 120 కోట్ల మొబైల్ చందాదారులున్నారని, అందులో 75 కోట్ల మంది స్మార్ట్‌ఫోన్ యూజర్లని అధ్యయనం తెలిపింది. డెలాయిట్ 2022 గ్లోబల్ టీఎంటీ (టెక్నాలజీ, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్) అంచనాలివి.. 2021-26 మధ్య ఐదేండ్లకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో స్మార్ట్‌ఫోన్ మార్కెట్ చక్రగతిన 6 శాతం వార్షిక వృద్ధిచెందుతుంది. పట్టణ ప్రాంతాల్లో ఇది 2.5 శాతంగా ఉంటుంది.ఇంటర్నెట్ వినియోగం పెరగనున్నందున, స్మార్ట్‌ఫోన్లకు డిమాండ్ అధికమవుతుంది. ఫిన్‌టెక్, ఈ-హెల్త్, ఈ-లెర్నింగ్ వంటివాటిని అవలంబించాల్సిరావడం ఇందుకు ప్రధాన కారణం.భారత్‌నెట్ పథకం కింద 2025కల్లా గ్రామాలన్నింటికీ ఫైబర్ వేయాలన్న ప్రభుత్వ ప్రణాళిక కూడా గ్రామీణ ప్రాంతాల్లో స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు పెరుగుతాయి.పట్టణ ప్రాంతాల్లో 2026నాటికి పాత ఫోన్ల స్థానే సెకండ్‌హ్యాండ్ ఫోన్లను కొనే బదులు 95 శాతం మంది కొత్త స్మార్ట్‌ఫోన్లనే ఎంపిక చేసుకుంటారు. 5 శాతం మాత్రమే ప్రి-ఓన్డ్ ఫోన్లు ఉంటాయి. 2021లో కొత్త ఫోన్ల కొనుగోళ్లు 75 శాతం కాగా, ప్రి-ఓన్డ్ కొనుగోళ్లు 25 శాతంగా ఉంది.ఒక ఫోన్ సగటు జీవితకాలం నాలుగేండ్లుగా ఉండే గ్రామీణ ప్రాంతాల్లో సైతం అదే ట్రెండ్ ఏర్పడుతుందని అంచనా. ఈ ప్రాంతాల్లో 2026కల్లా 80 శాతం రీప్లేస్‌మెంట్లు కొత్త ఫోన్లద్వారా, 20 శాతం ప్రి-ఓన్డ్‌గా జరుగుతుంది.పట్టణ ప్రాంతాల్లో 2021లో 7.2 కోట్ల ఫీచర్ ఫోన్ల రీప్లేస్‌మెంట్స్ జరగ్గా, 2026కల్లా ఇది 6 కోట్లకు తగ్గుతుంది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 7.1 కోట్ల నుంచి 6 కోట్లకు తగ్గుతుంది.భారత్‌లో 2021లో 30 కోట్ల స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు జరగ్గా, 2026కల్లా ఈ అమ్మకాలు 40 కోట్లకు పెరుగుతాయి.5జీ సేవలు అందుబాటులోకి వస్తున్నందున, స్మార్ట్‌ఫోన్లకు మరింత డిమాండ్ ఉంటుంది. 2026నాటికి మొత్తం స్మార్ట్‌ఫోన్ విక్రయాల్లో 80 శాతం (31 కోట్లు) 5జీ ఫోన్లే ఉంటాయి.హైస్పీడ్ గేమింగ్, రిమోట్ హెల్త్‌కేర్ వంటి అప్లికేషన్ల కారణంగా 5జీ మొబైల్ టెక్నాలజీ శరవేగంగా ప్రజల్లోకి వెళుతుంది.2022-26 మధ్యకాలంలో 250 బిలియన్ డాలర్ల (రూ.18.75 లక్షల కోట్లు) విలువైన 170 కోట్ల స్మార్ట్‌ఫోన్లు భారత్‌లోకి దిగుమతవుతాయి. అందులో 84 కోట్లు 5జీ ఫోన్లే ఉంటాయి.సెమికండక్టర్ తయారీకి ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 10 బిలియన్ డాలర్ల ప్రోత్సాహక ప్యాకేజీ ఫలితంగా దేశంలో ఫోన్ల తయారీ పెరుగుతుంది.

## సివిల్ సప్లై హమాలీలు కూలి రేట్ల కోసం నిరసన

నంద్యాల నంద్యాల పట్టణంలో బుధవారం సివిల్ సప్లై హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని,కరోనా భీమా సౌకర్యం 50లక్షలు కల్పించాలని కోరుతూ సిఐటియు ఆద్వర్యంలో సివిల్ సప్లై హమాలీ కార్మికులు టెక్కె మార్కెట్ యార్డు లోని సివిల్ సప్లై గోడౌన్ వద్ద వాహనాలను నిలిపి నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు లక్ష్మణ్,కోశాధికారి వెంకటలింగం,సివిల్ సప్లై హమాలీ యూనియన్ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని,కరోనా భీమా సౌకర్యం 50లక్షలు కల్పించాలని, కరోనా కాలంలో కూడా ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషికి తోడుగా కరోనాతో చనిపోతున్నా లెక్కచేయకుండా సివిల్ సప్లై హమాలి కార్మికులు ఎగుమతి, దిగుమతులు చేయడం జరిగిందని, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని లేకుంటే రాబోయే కాలంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 40 మంది హమాలీ కార్మికులు పాల్గొనడం జరిగింది.

## టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది: మంత్రి ఎర్రబెల్లి

జనగామ ఫిబ్రవరి 23 : కార్యకర్తలకు టీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో వివిధ ప్రమాదాల్లో మరణించిన టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ తరుపున ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల చొప్పున ప్రమాద బీమా చెక్కులను అందజేశారు. పాలకుర్తి క్యాంప్ కార్యాలయంలోజరిగినఈకార్యక్రమంలోమంత్రిమాట్లాడుతూ..పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తల బలం టీఆర్ఎస్‌కు ఉందన్నారు. పార్టీని, కార్యకర్తలను కాపాడుకోవడంలో పార్టీ అధినేత, సీఎం కెసీఆర్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు.

## ఒమిక్రాన్ సైలెంట్ కిల్లర్: జస్టిస్ ఎన్వీ రమణ

న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 23 ఒమిక్రాన్ సైలెంట్ కిల్లర్ అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. ఓ నెల క్రితం ఒమిక్రాన్ సోకినా? ఇప్పటికీ తాను బాధపడుతూనే వున్నానని వెల్లడించారు. 'మొదటి వేవ్ వచ్చిన సందర్భంలో నాకు కరోనా సోకింది. నాలుగు రోజుల్లోనే కోలుకున్నాను. ఒమిక్రాన్ సోకి 25 రోజులు గడుస్తోంది. కానీ.. దాని తదనంతర పరిణామాలతో నేను బాధపడుతూనే వున్నాను.

## ఆహార కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవు

### అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ డి.శ్రీనివాస్

రాజమహేంద్రవరం హోటల్స్ లో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ఎవరైనా ఆహార కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవని డిస్ట్రిక్ట్ ఫుడ్ కంట్రోలర్ డి.శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరం, ప్యారడైజ్ హోటల్ లో బుధవారం డిస్ట్రిక్ట్ ఫుడ్ కంట్రోలర్ డి.శ్రీనివాస్, తూనికలు, కొలతల శాఖ ఇన్స్పెక్టర్ శివ బాలాజీ, రాజమండ్రి వినియోగదారుల మండలి సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీనిర్వహించారు. వినియోగదారుడు పెమ్మనబోయిన రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు పై అధికారులు స్పందించి ఈ తనిఖీ లు జరిపారు. హైదరాబాద్ నుండి హోటల్ కు దిగుమతి చేసుకుని తయారుచేసిన చికెన్ టిక్కా, బిర్యానీ శాంపిల్స్ ను అధికారులు సేకరించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ఫుడ్ కంట్రోలర్ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదు పై ఈ తనిఖీలు చేశామని, చికెన్ టిక్కా, బిర్యానీ శాంపిల్స్ ల్యాబ్ కు పంపించి రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. తూనికలు, కొలతల శాఖ ఇన్స్పెక్టర్ శివ బాలాజీ మాట్లాడుతూ కోక్ డ్రింక్ కొలతల్లో తేడా గమనించామని, దీనిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఎపి స్టేట్ కన్స్యూమర్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ సభ్యులు సుంకర వీరశేఖర్, రాజమండ్రి వినియోగదారుల మండలి సెక్రటరీ ధర్నాలకోట వెంకటేశ్వరరావు, ట్రెజరర్ తురాల శ్రీనివాస్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, న్యాయవాది హేమంత్ శ్రీనివాస్ కూనరెడ్డి, సభ్యులు అమరవాది రామకృష్ణ పాల్గొన్నారు.

## బద్వేల్ ఆర్ డి ఓ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు బద్వేలు మాజీ ఎమ్మెల్యే కే విజయమ్మ బుధవారం ఆర్డీవో ఆకుల వెంకటరమణ ను ఆయన కార్యాలయంలో కలిశారు బద్వేల్ లో రెవెన్యూ డివిజన్ ఏర్పడిన తర్వాత ఇరవై రోజుల క్రితం ఆర్డీవో గా వెంకటరమణ బాధ్యతలు స్వీకరించారు ఆర్ డి ఓ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే ఇక్కడి రెవెన్యూ పరిస్థితుల గురించి వివరించారు విజయమ్మ వెంట తెలుగుదేశం నాయకులు డాక్టర్ రాజశేఖర్ కె వి సుబ్బారెడ్డి రమణ మున్సిపాల్ అధ్యక్షుడు జి వెంగళ రెడ్డి తదితరులు ఉన్నారు

## ఉక్రెయిన్ సంక్షోభంపై. చర్చలు ద్వారా పరిష్కరించాలి

### కామనురు. శ్రీనువాసులురెడ్డి

బద్వేలు ఉక్రెయిన్ సరిహద్దుల్లో రష్యా సైనికులు దూకుడు ప్రదర్శించడం పట్ల సిఐటియు జిల్లా కమిటీ తీవ్ర ఆందోళన చెందుతున్నాము అన్ని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనురు శ్రీనువాసులురెడ్డి తెలిపారు. కడప నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల. సమావేశంలో మాట్లాడుతూ . ప్రస్తుత సంక్షోభాన్ని చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలి, భారత విద్యార్థులు రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని సూచించారు, ఉక్రేనియన్ ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని గుర్తించే ప్రాతిపదికన. ఈ వివాదాన్ని తక్షణమే తగ్గించడానికి, రష్యా ఉక్రేనియన్ సరిహద్దుల నుండి దళాలను ఉపసంహరించుకోవాలి. రష్యా, అలాగే యుఎస్ , మరియు నాటో, ఉక్రెయిన్‌లో జోక్యాన్ని నిలిపివేయాలి. రష్యా మరియు ఉక్రెయిన్ ఇప్పటికే రెండు రాష్ట్రాలు సంతకం చేసిన మిన్స్క్ -2 ఒప్పందం ఆధారంగా తమ మధ్య ఉన్న ఉద్రిక్తతలను దౌత్యపరమైన పరిష్కారానికి చేరుకోవాలి. యూఎస్ మరియు యూ కె, ప్రభుత్వాలు ఉక్రెయిన్‌పై జరుపుతున్న యుద్ధాన్ని మేము ఖండిస్తున్నాము. నాటో దాని తూర్పు వైపు విస్తరణకు స్వస్తి పలకాలి. నాటో ఒక రక్షణాత్మక కూటమి అని యూఎస్, మరియు యూకె, చేసిన వాదనలకు విరుద్ధంగా, గతంలో ఆఫ్ఘనిస్తాన్, యుగోస్లేవియా మరియు లిబియాలో దాని రికార్డు, ఇరాక్‌పై యూ ఎస్,-బ్రిటీష్ దాడి గురించి ప్రస్తావించకుండా, దాని సామ్రాజ్యవాద లక్ష్యాలను స్పష్టంగా ప్రదర్శిస్తుంది. మేము రష్యాతో సహా యూరప్ అంతటా యుద్ధ వ్యతిరేక ఉద్యమాలకు మా సంఘీభావాన్ని తెలియజేస్తున్నామ తెలిపారు

## సాగు రైతుల ధర్నా

విశాఖపట్నం నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద గునిపూడి సాగురైతులు ధర్నా చేసారు. పేదల సాగులోవున్న జీడిమామిడి తోటలను అక్రమంగా నరికివేసిన పారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేసారు. పేదలకు సంఘీబాగా సిపిఎం విశాఖజిల్లా కార్యదర్శి కె. లోకనాథం ధర్నాలో పాల్గొన్నారు. పేదలకు న్యాయం చేయాలంటూ తహశీల్ధారు కార్యాలయం వద్ద టెంటు వేసుకుని బాధితరైతులు ధర్నా చేస్తున్నారు. తమ సాగులోవున్న సుమారు2400జీడిమామిడిచెట్లనుపారెస్ట్అధికారులు అక్రమంగా నరికివేసారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్లు నరికివేసిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు లోకనాథం డిమాండ్ చేసారు.

## పాత కుట్టు మిషన్లు పంపిణీ చేసారని అందోళన

హిందూపురం స్వయం ఉపాధి పథకం లో ఉచిత టైలరింగ్ శిక్షణ తీసుకున్న మహిళలకు కొత్త కుట్టుమిషన్ లు ఇవ్వాల్సి ఉండగా వాటి స్థానంలో తమకు పాత కుట్టు మిషన్లు ఇచ్చారని మహిళలు ఆందోళన చేపట్టారు. అనంతపురం జిల్లా హిందూపురం లోని నానేప్ప నగర్ లో స్వయం ఉపాధి పథకం లో ఉచిత టైలరింగ్ శిక్షణ తీసుకున్న 30 మంది మహిళలు ఆరు నెలలు శిక్షణ పూర్తి కావడంతో నిర్వాహకులు సర్టిఫికెట్ తో పాటు ప్రభుత్వం మంజూరు చేసిన ఉచితంగా ఇచ్చే కుట్టుమిషన్ కూడా ఇవ్వాల్సి వుంది తమకు శిక్షణ పూర్తయిన తర్వాత కొత్త కుట్టు మిషన్లో ఇవ్వాల్సి ఉండగా పదిహేను మంది మహిళలకు పాత కుట్టు మిషన్లు ఇచ్చారని మరో 15మంది మహిళలకు కొత్త కుట్టుమిషన్లు ఇచ్చారని అందరికీ సమానంగా కొత్త కుట్టుమిషన్లు ఇవ్వకుండా తమకు పాత కుట్టుమిషన్లు ఇచ్చారని కొత్త కుట్టు మిషన్ ఇవ్వాలని ఆందోళన నిర్వహించారు నిర్వాహకులు అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది సర్ది చెప్పడంతో వెనుదిరిగారు

# ఆటో డ్రైవర్ హత్య

విశాఖపట్నం ఆనందపురంపురం మం కల్లివానిపాలెంలో పిల్లి పైడిరెడ్డి (40)అనే ఆటో డ్రైవర్ ను సిన గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హతమార్చారు. హత్యకు భూ తగాదాలే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి భార్య పిల్లి కొండమ్మ (35) ఆశ వర్కర్ గా విధులు నిర్వర్తిస్తోంది. భూ తగాదాలు అలాగే అనేక రకాల గొడవలు కారణమంటున్న స్థానికులు, భార్యను వేధిస్తున్నాడు అంటు సంవత్సరం క్రితం ఆనందపురం స్టేషన్ లో భార్య కేసు నమోదు చేశారని వెల్లడించారు. నాలుగవ ప్త టౌన్ లో గతంలో రాబరీ కేసు కూడా నమోదు అయినట్టు సీఐ జీవి రమణ తెలిపారు. గత రెండు నెలలు అలాగే వారం రోజుల క్రితం కూడా పైడి రెడ్డి పై పలు మార్లు దాడి జరిగిందని సన్నిహితులు చెబుతున్నారు. ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దొమ్మలదీన్నేగ్రామంలో దేవర ఉత్సవాలు

### శ్రీ శ్రీ మరికంబా దేవి ను దర్శించుకున్న వైసీపీ నాయకులు

కౌతాళం కౌతాళం మండలం పరిధిలోని దోమల దీన్నే గ్రామంలో బుధవారంశ్రీ మరికంబ దేవి దేవర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ దేవర ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మంత్రాలయం వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.ప్రదీప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా భారీ డప్పుల మధ్య గ్రామ నాయకులతో ఊరేగింపుగా వెళ్లి శ్రీ శ్రీ మరికంబ దేవిని దర్శించుకుని తమమొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో రైతులు గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో పండగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉ ందని ప్రతి సంవత్సరం వర్షాలు బాగా కురిసి పంటలు చేతికి బాగా అందాలనికోరారు. ఈ కార్యక్రమంలో కుమార్ గౌడ్, దివాకర్ రెడ్డి ,గురునాథ్ రెడ్డి, దేశాయి కృష్ణ ,ఎంపీపీ అమరేష్, ఎమ్మెల్యే పి ఏ వెంకట్రామిరెడ్డి, ఏకంబి రెడ్డి, రామన్న గౌడ్, విరుపాక్షి గౌడ్, నాగరాజు గౌడ్, వసంత్ కుమార్ రెడ్డి , వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయ భూముల్లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

### ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

### గోపవరం తాసిల్దార్ రమణారెడ్డి హెచ్చరిక

బద్వేలు దేవాలయ భూముల్లో ఎటువంటి ఆక్రమణలు జరిగినా ఎంతటి వారైనా కఠిన చర్యలు చేపట్టడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామని గోపవరం మండల తాసిల్దార్ పోకల రమణారెడ్డి హెచ్చరించారు ఈ మేరకు బద్వేలు ఆర్డిఓ ఆకుల వెంకటరమణ ఆదేశాల మేరకు ఆక్రమణకు గురైన దేవాలయం భూములు పరిశీలించడంతో పాటు అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు గోపవరం మండలం మడగల వారి పల్లె రెవెన్యూ పరిధిలోని బద్వేలు పట్టణం నెల్లూరు రోడ్డు లో వెలసివున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వెనుక ఉన్న శివాలయం కళ్యాణ మండపం చుట్టూ జెసిబి తో చదువులు చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే చర్యలు తీసుకోవడం జరిగిందని తాసిల్దార్ తెలిపారు

## కాలువలోకి దూసుకుపోయిన కారు ప్రయాణికులు క్షేమం

శ్రీకాకుళం శ్రీకాకుళం జిల్లాలో నందిగాం మండలం సుభద్రాపురం గ్రామం వద్ద బుధవారం తెల్లవారుజామున ఓ కారు అదుపుతప్పి వరద కాలువలోకి దూసుకుపోయి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో కారులో ఉన్న ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. విజయనగరంకు చెందిన నలుగురు వ్యక్తులు ఒరిస్సాలోని పూరీ జగన్నాథ్ ను దర్శించుకొని తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు. విషయం తెలుసుకున్న1033 నేషనల్ హైవే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని క్రెన్ సహాయంతో కారును సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఆడవిలో మావోయిస్టుల బీభత్సం

### రైలు ఇంజన్ కు నిప్పు

విశాఖపట్నం ఛత్తీస్ ఘఢ్ రాష్ట్రంలోని దంతేవాడ జిల్లా బచేలి, భాన్సీ మధ్య, బచేలి నుండి విశాఖపట్నంకు ఇనుప ఖనిజంతో వెళ్తున్న గూడ్స్ రైలును మావోయిస్టులు అడవిలో ఆపివూసారు. గత రాత్రి జరిగిన ఈ ఘటలో మావోయిస్టులు బీభత్సం సృష్టించి ఇంజిన్కు నిప్పంటించారు. 15 నుంచి 20 మంది సాయుధ నక్సలైట్లు ఆయుధాలతో వచ్చి రైలును నిలిపివేసి, ముందుగా దాని పైలట్, గార్డును దించి, ఆపై ఇంజిన్కు నిప్పంటించారని చెబుతున్నారు. చాలా కాలం తర్వాత మరోసారి నక్సలైట్లు తమ ఉనికిని చాటుకోవడంతోపాటు ప్రజల్లో భయాందోళనలు సృష్టించారు. కిరండోల్ నుండి విశాఖపట్నం రైలు మార్గంలో రవాణా నిలిచిపోయింది. రైల్ ఇంజన్ లోపలి భాగం పూర్తిగా కాలిపోవడంతో ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

# అయ్యన్న ఇంటికి నల్లజర్ల పోలీసులు

నర్సీపట్నం మాజీమంత్రి అయ్యన్న పాత్రుడు ఇంటికి పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్ల పోలీసులు బుధవారం వచ్చారు. ఇటీవలే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసారంటూ నమోదైన కేసుపై అయ్యన్న ఇంటికి పోలీసులు వచ్చారు. ఒక సీఐ, ఇద్దరు ఎస్ఐ లు అయ్యాన్నకు 41(ం) నోటీసు ఇచ్చేందుకే వచ్చామని అన్నారు. వచ్చిన వారిలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సిఐ ఏ రఘు, నల్లజర్ల ఎస్ఐ ఐ అవినాష్, దేవరాపల్లి ఎస్ఐ కె శ్రీ హరి రావు వున్నారు.

# రెడ్ స్మగ్లింగ్ అరికట్టేందుకు చర్యలు



తిరుపతి, ఫిబ్రవరి 23, (న్యూస్ పల్స్) ఎర్ర చందనం స్మగ్లింగ్‌ను పూర్తిస్థాయిలో కట్టడి చేసేందుకు ప్రభుత్వం పటిష్ట కార్యాచరణకు ఉపక్రమించింది. ఎర్ర స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఉద్దేశించిన టాస్క్ ఫోర్స్‌ను 'స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(సెబ్) పరిధిలోకి తీసుకొచ్చింది. రాష్ట్ర స్థాయిలో కేంద్రీకృత వ్యవస్థ ద్వారా ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులిచ్చింది. ఎర్ర చందనం స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు దశాబ్దాలుగా చేస్తున్న యత్నాలు పూర్తి స్థాయిలో సఫలీకృతం కావడం లేదు.చాలా ఏళ్ల కిందటే ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. కానీ జిల్లా ఎస్పీల బాధ్యత ఆయా జిల్లాలకే పరిమితమవుతుండటంతో ఆశించిన ఫలితాలు రావడం లేదు. చిత్తూరు, వైఎస్సార్, కర్నూలు జిల్లాల్లో విస్తరించి ఉన్న ఎర్ర చందనం ఆయా జిల్లాలతో పాటు అనంతపురం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లోంచి రాష్ట్ర సరిహద్దులు దాటుతోంది. మరోవైపు ఎర్రచందనం స్మగ్లర్లు తమిళనాడులో ఉంటూ ఏపీలో కూలీలు, ఏజంట్ల ద్వారా యథేచ్ఛగా దందా సాగిస్తున్నారు. దీంతో ఈ స్మగ్లింగ్‌ను అరికట్టాలంటే పొరుగు రాష్ట్రాలతో మరింత కేంద్రీకృత సమన్వయం అవసరమని గుర్తించారు. ఈ నేపథ్యంలో సెబ్ పరిధిలోకి ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధక టాస్క్‌ఫోర్స్‌ను తీసుకొచ్చారు.అక్రమ ఇసుక, అక్రమ మద్యం, గుట్కా, గంజాయి దందాలను అరికట్టడంతో సెబ్ ఇప్పటికే విజయవంతమైంది. తాజాగా ఆంధ్ర?ఒడిశా సరిహద్దు(ఏవోబీ)ల్లో దశాబ్దాలుగా సాగుతున్న గంజాయి సాగు, అక్రమ రవాణాను విజయవంతంగా రూపుమాపడం సెబ్ సమర్థతకు నిదర్శనం. అందుకే ఎర్రచందనం స్మగ్లింగ్‌ను నిరోధించే బాధ్యతను సెబ్‌కు అప్పగించింది. డీజీపీ నియంత్రణలో సెబ్ కమిషనర్ ఎర్రచందనం నిరోధక టాస్క్ ఫోర్స్‌ను పర్యవేక్షిస్తారు. ఆయనకు సెబ్ డైరెక్టర్ సహకరిస్తారు. అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ పాలనపరమైన అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ మేరకు గతంలో జారీ చేసిన ఉత్తర్వులకు ప్రభుత్వం సవరణలు చేసింది.రాష్ట్రం అంతా సెబ్ అధికార పరిధిలోకి వస్తున్నందున జిల్లా సరిహద్దులు వంటి సాంకేతిక అడ్డంకులుండవు. సెబ్‌కు ఇప్పటికే ప్రత్యేక పోలీస్ స్టేషన్లున్నాయి. పొరుగు రాష్ట్రాల పోలీసులు, కేంద్ర పరిధిలోని పోర్టు అధికార వర్గాలతో సంప్రదింపులు, సహకారం వంటివి సెబ్‌కు మరింత సులభతరమవుతాయి. అవసరమైనప్పుడు పొరుగు రాష్ట్రాల పోలీసులతో కలసి జాయింట్ ఆపరేషన్లు కూడా నిర్వహించేందుకు అవకాశముంటుంది. ఏవోబీలో గంజాయి దందాను అరికట్టేందుకు ఒడిశా పోలీసులతో సమన్వయంతో పనిచేయడం తాజా తార్కాణం. ఈ నేపథ్యంలో ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధక టాస్క్‌ఫోర్స్‌ను సెబ్ పరిధిలోకి తీసుకురావడం సానుకూల నిర్ణయమని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. దీని ద్వారా దశాబ్దాలుగా వేళ్లూనుకుని ఉన్న ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తుద ముట్టించవచ్చని భావిస్తున్నారు.

# ఆనం సైకిల్ ఎక్కుతారా...




నెల్లూరు, ఫిబ్రవరి 23, (న్యూస్ పల్స్) ఆనం రామనారాయణరెడ్డి వైసీపీలో సీనియర్ నేత. ఆయన ప్రస్తుతం అసంతృప్తితో ఉన్నారు. మంత్రి పదవి దక్కలేదన్నది ఒక కారణమైతే తనకు వ్యతిరేకంగా వైసీపీలో కుట్ర జరుగుతుందని భావిస్తున్నారు. అందుకే జిల్లాల విభజనను ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పేరుకు మూడు మండలాలను నెల్లూరు జిల్లాలో కలపాలని ఆనం రామనారాయణరెడ్డి కోరుతున్నప్పటికీ ఆయన డిమాండ్ వేరే ఉ ందంటున్నారు. ఆనం రామనారాయణరెడ్డి టీడీపీ?కి మరోసారి దగ్గరవుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. ఆనం తెలుగుదేశం పార్టీ నుంచే గత ఎన్నికలకు ముందు వైసీపీలోకి వచ్చారు. 2014లో తాను పోటీ చేసిన ఆత్మకూరు నుంచి ఓడిపోయినా టీడీపీ అధికారంలోకి వచ్చినా తమ కుటుంబానికి చంద్రబాబు ఎలాంటి పదవులు ఇవ్వలేదని ఆయన అసహనంతో బయటకు వచ్చారు. తనకు ఇష్టమైన ఆత్మకూరు నియోజకవర్గాన్ని వదిలేసి వెంకటగిరికి షిఫ్ట్ అయ్యారు. రాజకీయంగా రాజీపడి వైసీపీలోకి వచ్చినా తాను ఈ మూడేళ్లలో ఇబ్బందులు తప్ప మరేమీ చూడలేని ఆనం రామనారాయణరెడ్డి తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. మరోసారి టీడీపీలోకి వస్తే తనకు ప్రయారిటీ దక్కుతుం దా? అన్న అనుమానం ఆయనలో లేకపోలేదు. అయితే నెల్లూరు జిల్లాలో టీడీపీ బలహీనంగా ఉంది. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తప్ప మరో బలమైన నేత అక్కడ లేరు. ఆనం రామనారాయణరెడ్డి టీడీపీలోకి వస్తే పార్టీకి లాభమే కాని, తనకు రాజకీయంగా కలసి వచ్చే అంశాలేంటి అన్న దానిపై లెక్కలు వేసుకుంటున్నారు. స్పష్టత వచ్చేంత వరకూ....సోమిరెడ్డిచంద్రమోహన్ొ ండ్డికూడా వరస ఓటము లతో ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారం లోకి వస్తే మరోసారి జిల్లాలో మంత్రి పదవి విషయంలో తనకు సోమిరెడ్డి ఇబ్బంది అవుతారని తెలుసు. జిల్లాలో మాత్రం తాను చెప్పినట్లు జరిగే అవకాశాలున్నాయి. దీనిపై తెలుగుదేశం పార్టీ అధిష్టానంనుంచి మరింత స్పష్టత వచ్చేంత వరకూ వెయిట్ చేయడం మంచిదని ఆనం రామనారాయణరెడ్డి భావిస్తున్నారు. ఇంకా రెండేళ్లు సమయం తీసుకోవాలన్నది ఆయన ఆలోచనగా ఉంది.

# 1,396 క్వింటాళ్లకు సెనగపప్పు టీటీడీ ఆర్డర్

అనంతపురం, ఫిబ్రవరి 23, (న్యూస్ పల్స్) తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని ప్రతిఒక్కరూ పరమపవిత్రంగా భావిస్తారు. అంతటి మహిమాన్వితమైన లడ్డూ తయారీకి అవసరమైన పదార్థాల్లో చక్కెర, నెయ్యితో పాటు శనగపిండి కూడా ముఖ్యమైనది. ఇప్పుడా శనగపిండికి అవసరమైన పప్పుశనగను అనంతపురం జిల్లా నుంచి పంపిస్తున్నారు. అంటే లడ్డూ తయారీలో అక్కడి రైతులు పండిస్తున్న పప్పుశనగకు భాగస్వామ్యం దక్కుతోంది. పూర్తిగా ప్రకృతి సిద్ధంగా సాగుచేసిన పంటను సేకరించడానికి టీటీడీ సైతం చర్యలు చేపట్టింది. ప్రకృతి వ్యవసాయ విభాగం డీపీఎం లక్ష్మానాయక్ సహకారంతో ఈనెలాఖరున అవసరమైన పప్పుశనగను వెంకన్న సన్నిధికి చేర్చేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. విభాగం ఆధ్వర్యంలో తాడిపత్రి మండలం బొందలదిన్నె గ్రామంలో 57 మంది రైతులు సహజ పద్ధతుల్లో సాగుచేసిన 185 ఎకరాల్లోని దిగుబడి ఆధారంగా 1,396 క్వింటాళ్ల పప్పుశనగకు ఇటీవల టీటీడీ నుంచి ఆర్డర్ వచ్చినట్లు డీపీఎం లక్ష్మానాయక్ తెలిపారు. ఇక్కడి రైతులు ఎకరాకు 400 కిలోలు ఘన జీవామృతం, బీజామృతంతో విత్తనశుద్ధి, ప్రతి 20 రోజులకోసారి జీవామృతాన్ని పిచికారీ చేసి పప్పుశనగ పండిస్తున్నారని తెలిపారు. ఎక్కడా రసాయనాలు, పురుగు మందులు లేకుండా పూర్తిగా ఆవుపేడ, ఆవు మూత్రం, బెల్లం, శనగపిండి లాంటి వాటితో తయారుచేసిన ప్రకృతి సిద్ధమైన సేంద్రియ పోషకాలు వాడుతున్నారన్నారు.పప్పుశనగలో అంతర పంటలుగా సజ్జ, అనుము, అలసందతో పాటు ఆవాలు కూడా వేశారన్నారు. అందువల్లే ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్లు నాణ్యమైన పప్పుశనగ దిగుబడులు వచ్చే పరిస్థితి ఉ ందన్నారు. ఈనెలాఖరున పంట తొలగించి నూర్పిడి చేసిన తర్వాత 1,396 క్వింటాళ్లు టీటీడీకి పంపించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధర కన్నా 20 శాతం అధికంగా రైతులకు ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. క్వింటా ఎంతలేదన్నా రూ.7 వేలకు తక్కువ కాకుండా పలికే అవకాశం ఉందన్నారు. తిరుమల వెంకన్న ప్రసాదం తయారీకి తాము పండించిన పప్పుశనగ వినియోగించనుండటంతో రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారని డీపీఎం లక్ష్మానాయక్ వెల్లడించారు.

# టీడీపీ, జనసేన కాంబినేషనా..




విజయవాడ, ఫిబ్రవరి 23, (న్యూస్ పల్స్) 2019 ఎన్నికల్లో జగన్ దెబ్బకు చంద్రబాబు-పవన్ కల్యాణ్‌లు చిత్తుగా అయిన విషయం తెలిసిందే..అటు టీడీపీ, ఇటు జనసేనలు దారుణంగా ఓడిపోయాయి. టీడీపీకి 23 సీట్లు రాగా, జనసేనకు 1 సీటు వచ్చింది. ఇలా వైసీపీ, రెండు పార్టీలకు చెక్ పెట్టింది. తర్వాత అధికార పీఠంలోకి వచ్చాక కూడా వైసీపీ హవా నడుస్తూనే ఉంది?అయితే వైసీపీకి చెక్ పెట్టడానికి టీడీపీ ఎక్కడకక్కడ ట్రై చేస్తూనే ఉ ంది?కానీ పెద్దగా టీడీపీకి ఛాన్స్ దొరకడం లేదు. కాకపోతే ఇటీవల వైసీపీపై కాస్త వ్యతిరేకత పెరగడం టీడీపీకి అడ్వాంటేజ్ అవుతుంది.కొందరు వైసీపీ ఎమ్మెల్యేలపై వస్తున్న ప్రజా వ్యతిరేకత టీడీపీకి బాగా ప్లస్ అవుతుంది. అందుకే ఈ మధ్య టీడీపీ నేతలు మరింత దూకుడుగా పనిచేయడం మొదలుపెట్టారు..ఇక రానున్న రోజుల్లో ఇంకా ఎఫెక్టివ్ గా పనిచేయడానికి సిద్ధమవుతున్నారు. అయితే టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు?ఎప్పటికప్పుడు పార్టీ నేతలకు గైడెన్స్ ఇవ్వడం తప్పితే?డైరక్ట్‌గా ప్రజల్లోకి వచ్చి భారీ సభలు పెట్టిన సందర్భాలు లేవు..ఏదో సమీక్షా సమావేశాలు పెట్టడం తప్ప..ప్రజా సమస్యలపై బాబు డైరక్ట్‌గా బరిలో దిగి పోరాటం చేయలేదు.కోవిడ్ వల్ల ఆయన ప్రజల్లోకి రాలేదు?ఇక ఇప్పుడు కోవిడ్ తగ్గుతున్న నేపథ్యంలో ఇంకా బాబు ప్రజల్లోకి రావడానికి సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. వరుసగా జిల్లా వారీగా పర్యటనలు చేసి ప్రజలని కలవాలని బాబు ఫిక్స్ అయ్యారు. అలాగే భారీ సభలకు ప్లాన్ చేస్తున్నారు. అప్పుడు టీడీపీకి మరింత అడ్వాంటేజ్ అవుతుందని భావిస్తున్నారు.అదే సమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ సైతం..ఇకపై ప్రజల్లోనే ఉంటారని తెలుస్తోంది. ఇప్పటివరకు పవన్ అప్పుడప్పుడు మాత్రమే రాజకీయం చేయడం, ప్రజా సమస్యలపై పోరాటం చేశారు?కానీ ఇక నుంచి తరుచుగా ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం, ప్రజల్లో ఉండటం చేస్తారని తెలుస్తోంది. తాజాగా నరసాపురంలో మత్స్యకారుల సమస్యలపై భారీ సభ పెట్టి విజయవంతమైన విషయం తెలిసిందే. అలాగే సభలు ప్లాన్ చేసుకుని ముందుకెళ్లాలని చూస్తున్నారట. మొత్తానికి బాబు-పవన్‌లు ప్రజల్లోకి రావడానికి రెడీ అయిపోయారు.

# ఏవోబీలో మావోయిస్టుల భారీ డంపు స్వాధీనం

విశాఖపట్నం ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతం నుండి మావోయిస్టులకు చెందిన భారీ డంప్ను ఒడిశా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబందించి మల్కన్గిరి జిల్లా ఎస్పీ నితీష్ సోదాని తెలిపిన వివరాలు ఉ న్నాయి.ఒడిశాలో పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో మావోయిస్టులు ఎన్నికలును బహిష్కరించమని పిలుపునివ్వడంతోకటాఫ్ ఏరియాలో పెద్దెత్తున గాలింపు చర్యలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిఘా వర్గాలకు అందిన కచ్చితమైన సమాచారం ఆధారంగా ఎస్వోజీ మరియు డీవీఎఫ్ బలగాలు ఏవోబీలోని మల్కన్గిరి జిల్లా జంత్రి పంచాయతీ పరిధిలోని నడిమెంజరీ అటవీప్రాంతంలోని మావోయిస్టులు దాచి ఉంచిన భారీ డంప్ను కనుగున్నారు. ఈ డంప్లో దేశవాళీ తుపాకీ, ఐదుకేజీల టిఫిన్ బాంబు, ప్రెషర్ ఐఈడీ, మూడు తుప్పుపట్టిన దేశవాళీ తుపాకీలు, ఒక రివాల్వర్, డిటోనేటర్లు, వాకీ టాకీ, 42 మీటర్లు కోడెక్స్ వైర్తో బాటు మైన్స్ తయారీకు ఉపయోగించే పేలుడు సామాగ్రి, విప్లవ సాహిత్యం, బ్యానర్లు, తదితర సామాగ్రిను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు.

# వివేకా హత్యకేసులో ట్విస్టుల మీద ట్విస్టులు

కడప, ఫిబ్రవరి 23, (న్యూస్ పల్స్) వివేకా హత్యకేసులో ట్విస్టుల మీద ట్విస్టులు బయటికొస్తున్నాయి. డ్రైవర్ దస్తగిరి అప్రూవర్‌గా మారడంతో అతడు ఎవరెవరి పేర్లు బయటపెడతాడోనన్న టెన్షన్ నిందితుల్లో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో దస్తగిరి కొత్త ఆరోపణలు చేస్తున్నాడు. తనకు ప్రాణహాని ఉందంటున్నాడు దస్తగిరి. అప్రూవర్‌గా మారిన తర్వాత చాలామంది ఫోన్‌కాల్స్ చేసిన రమ్మంటున్నారని.. తమను కలవాలంటున్నారని ఆరోపించాడు. తన భార్య బిడ్డలు అనాథలు కాకూడదనే అప్రూవర్ గా మారి సీబీఐ ముందు నిజాలను చెప్పానన్నాడు దస్తగిరి. అప్రూవర్ స్టేట్ మెంట్ ఇవ్వక ముందు కొన్ని బెదిరింపులు వచ్చాయన్న దస్తగిరి.. మొదటి అప్రూవర్ స్టేట్ మెంట్ తరువాత కూడా కొంతమంది కలిశారని, ఆ విషయం కూడా సిబిఐకి చెప్పానన్నాడు. వివేకా హత్యకేసుకు సంబంధించి డీల్‌లో.. మున్నా అకౌంట్ లో వేసినవి తప్ప .. తనకు రూపాయి కూడా అందలేదన్నాడు.మరోవైపు సీబీఐ అధికారులపై పోలీసులకు కంప్లైంట్ ఇచ్చాడు ఉదయ్ కుమార్ రెడ్డి. దేవిరెడ్డి శంకర్ రెడ్డికి అనుచరుడిగా ఉన్న ఉదయ్.. సీబీఐ ఏఎస్పీపై ఫిర్యాదు చేశాడు. కడప రిమ్స్ పీఎస్‌లో సీబీఐ ఏఎస్పీగా ఉన్న రామ్ సింగ్‌పై అనేక ఆరోపణలు చేశాడు.వివేకాహత్యకేసువిషయంలోతననుబెదిరిస్తున్నారని.. తన కుటుం బాన్ని వేధింపులకు గురిచేస్తున్నారంటూ రామ్‌సింగ్‌పై ఆరోపణలు చేశాడు. సీబీఐ అధికారుల వేధింపులతో సామూహికంగా ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరో దారి లేదని ఆవేదన వ్యక్తంచేశాడు. రామ్‌సింగ్‌పై 195-ం, 323, 506, రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు.

## పులివెందుల అభ్యర్థిగా బీటెక్ రవి



కడప, ఫిబ్రవరి 23, (న్యూస్ పల్స్) పులివెందుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బీటెక్ రవి పేరును ఖారారు చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈ మేరకు తన నిర్ణయాన్ని వెల్లడిం చారు. పులివెందుల నియోజకవర్గం నేతలతో సమావేశమైన చంద్రబాబు ఈ మేరకు అభ్యర్థివని ఖరారు చేస్తున్నట్లు ప్రకటిం చారు. ఆయన నేతల అభిప్రాయాలను తీసుకుని, సమావేశంలోనే బీటెక్ రవిని పులివెందుల టీడీపీ అభ్యర్థిగా చంద్రబాబు ప్రకటిం చారు. అయితే గత ఎన్నికల్లో పులివెందుల నుంచి పోటీ చేసిన సతీష్ రెడ్డి పార్టీకి దూరంగా ఉన్నారు. ఆయన ఏ పార్టీలో లేకపో యినాచంద్రబాబు పులివెందుల అభ్యర్థిగా ఖరారు చేయడం విశేషం.ఎన్నికలకు రెండేళ్ల ముందే తెలుగుదేశం పార్టీ ప్రకటించిన తొలి అభ్యర్థి బీటెక్ రవి. వచ్చే ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో ఆయన పోటీ పడాల్సి ఉంటుంది.

## ఏపీ ప్రభుత్వంలో ఇక జవహర్ రెడ్డి పాలన !

విజయవాడ, ఫిబ్రవరి 23, (న్యూస్ పల్స్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చీఫ్ సెక్రటరీ కన్నా ఎక్కువ అధికారులు ఉండేది ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శికే. ప్రవీణ్ ప్రకాష్.. అదే హోదాలో చీఫ్ సెక్రటరీగా ఉన్న ఎల్వీ సుబ్రహ్మణ్యాన్ని కూడా బదిలీ చేశారు. ఇప్పుడు ఆ హోదాలోకి కేఎస్ జవహర్ రెడ్డి వచ్చారు. ఆయన సీనియర్ ఐఏఎస్ అధికారి. జగన్మోహన రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆయన హవా కనిపిస్తోంది. కరోనా సమయంలో మొత్తం ఆయన చేతుల మీదుగానే వ్యవహారాలు నడిచిపోయాయి. తర్వాత తనకు టీటీడీ ఈవో పోస్టు కావాలని ఆయన పట్టుబట్టడంతో ఆ పోస్టులో నియమించారు. అదే సమయంలో ఆయనను ఇతర విషయాల్లోనూ కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారు. కరోనా సెకండ్ వేవ్ సమయంలోనూ టీటీడీ ఈవోగా పని చేస్తూనే కరోనా కట్టడికి పని చేశారు. ఇప్పుడు కూడా సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఆయన బదిలీ కాలేదు. టీటీడీ ఈవోగా ఆయనే ఉంటారు. అలాగే సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉంటారు. తన మొదటి ప్రయారిటీ టీటీడీ ఈవో అని..దాంతో పాటు ఇంకే బాధ్యతలు ఇచ్చినా ఓకేనని ఆయన పట్టుదలగా ఉన్నట్లుగా కనిపిస్తోంది. అందుకే ప్రభుత్వం కూడా ఆయన కోరికను తీరుస్తోంది. ఇక నుంచి ఏపీ అధికారవర్గాల్లో జవహర్ రెడ్డి మాట అంటే శిరోధార్యమన్న చర్చ జరుగుతోంది. మొత్తంగా చూస్తే పాలనా వ్యవహారాల్లో అన్ని స్థాయిల్లోనూ ఒకే వర్గం పెత్తనం చేలాయిస్తూడటం అధికారవర్గాల్లోనూ విస్మయానికి గురి చేస్తోంది. ఇదే పద్ధతని అంతర్గతంగా చర్చించుకుంటున్నారు కానీ బయటపడలేకపోతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

నంద్యాల ఫిబ్రవరి 23 ( విభారె) నంద్యాల పట్టణంలో బుధవారం నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్ నందు డిసిసి అధ్యక్షులు జె. లక్ష్మీ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీడిజిటల్ సభ్యత్వ నమోదు పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలకులుశ్రీ డాక్టర్ సి డి మయప్పన్ మరియు ఆంధ్ర ప్రదేశ్ అసిస్టెంట్ పీఆర్ఓశ్రీమతి హజీన సయ్యద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, డిజిటల్ మెంబర్ షిప్ ట్రైనీ రాయలసీమ ఇంచార్జ్ కలికిరి నారాయణస్వామి డిజిటల్ సభ్యత్వం గురించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు సిడి మయప్పన్ గారు, హజీనా సయ్యద్ గారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనను ప్రజల్లోకి తీసుకవెళుతూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. 2014లో రాష్ట్రం ని రెండు ముక్కలు చేయాలని రాష్ట్రంలో ఉన్న లోకల్ పార్టీలు దేశంలో ఉన్న జాతీయ పార్టీలు అన్నీ కూడా లేఖలు వ్రాసాయని తెలిపారు, ప్రత్యేక హోదా పై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉ ందని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా రాకపోయినా దేశం లో వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ప్రత్యేక హోదా ఇచ్చి తీరుతారని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన ఏడున్నర సంవత్సరాలలో 70 సంవత్సరాలు భారతదేశం వెనక్కి వెళ్లిందని గుర్తుచేశారు, వేల కోట్ల రూపాయలను దోపిడీ చేసిన కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరిచి విదేశాలకు సాగనంపాడాని ఆవేదన వ్యక్తం చేశారు, రేపిస్టులకు బెయిలు ఇచ్చి జెడ్ కేటగిరీ సెక్యూరిటీ ఇచ్చే పార్టీ బిజెపి పార్టీ అని తెలిపారు, పాలన చేతకాక వందకు పైగా ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అప్పచెప్పింది అని ఆవేదన వ్యక్తం చేశారు, పిచ్చి తుగ్లక్ పాలన లాగా నోట్ల రద్దు, లాక్డౌన్ ,వ్యవసాయ వ్యతిరేక బిల్లులు, ఎన్నో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు మోడీ అమిత్ షా గారు శ్రీకారం చుట్టారని తెలిపారు, ప్రత్యేక హోదా సాధించడంలో

### ప్రతి ఇంటికి కాంగ్రెస్ సభ్యత్వం

విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన టిడిపి అధికారంలో ఉన్న వైసిపి రెండు పార్టీలకు ప్రత్యేక హోదా తీసుకురావడం చేత కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ప్రవేశపెడితే నేడు ఆయన వారసునిగా వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఫీజుల పథకానికి తూట్లు పొడుస్తూ పీజీ చదువులకు పేద విద్యార్థులను దూరం చేసాడని ఆవేదన వ్యక్తం చేశారు, నాడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు ఇస్తే నేడు జగన్ మోహన్ రెడ్డి రైతు వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు, దేశంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు, సభ్యత్వం తోనే కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని ప్రతి ఇంటికి సభ్యత్వాన్ని కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు తీసుకవెళ్లాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దాసరి చింతలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మదిలేటిస్వామి, జిల్లా జనరల్ సెక్రెటరీ యం.సునీత, అధ్యక్షుడు హెచ్ బాలస్వామి, ఉపాధ్యక్షుడు గంధం మల్లేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఎండి ఫారూఖ్, అబ్దుల్లా, ఎస్ ఎండి రహమాన్ ,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి భరత్ కుమార్ ఆచారి,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు యాదవ్, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మోహన్ రావు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు నాగ మధు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి వి.వాసు, సీనియర్ నాయకులు ట్రెజరర్ టీచర్ ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి జనార్ధన్ యాదవ్ , కరాటే బాలకృష్ణ, ప్యాపిలి మండల్ అధ్యక్షులు సుబ్బు యాదవ్,శివారెడ్డి, మైనారిటీ సెల్ పటాన్ హాబీబ్ ఖాన్, పుల్లయ్య , కాంగ్రెస్ సేవాదళ్ మస్తాన్, శంషీల్ ,శ్రీశైలం నియోజకవర్గం ఇస్మాయిల్,ఇబ్రహీం, ఆనంద్, శేషయ్య,వడ్డే రాజశేఖర్, గోపినాథ్ యాదవ్, రవి, తదితరులు పాల్గొన్నారు,

# జిల్లా కార్యాలయాల కొరకు ప్రభుత్వ భవనాలను గుర్తించండి

నంద్యాల ఫిబ్రవరి 23 ( విభారె) :- జిల్లా కార్యాలయాల కొరకు నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలఒఎ ఉంటే గుర్తించండి అని పంచాయతీరాజ్ శాఖ. రహదారులు మరియు భవనాల శాఖ అధికారులను నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు.బుధవారం నంద్యాల సబ్ కలెక్టర్ వారి కార్యాలయం లో సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్. పంచాయతీ రాజ్ ఈ ఈ మోహన్ రావు. రహదారులు మరియు భవనాల శాఖ డిఈ సుబ్బరాయుడు. సబ్ కలెక్టర్. కార్యాలయం ఆతి రవీంద్ర పాల్ లతో జిల్లా ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. అనంతరం నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాటికి కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఉన్నందున నిర్ణయించిన సమయం దగ్గర పడుతున్నదని కావున ప్రభుత్వ ఆదేశానుసారం అనువైన జిల్లా కార్యాలయాల కొరకు భవనాలను

### సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

అన్వేషించవలసిన ఉన్నదని రహదారులు మరియు భవనాల శాఖ డిఈ సుబ్బరాయుడు. పంచాయతీరాజ్ శాఖ ఈ ఈ రామ్మోహన్ .లతో మీ డిపార్ట్మెంట్కి సంబంధించి ఏవైనా నిరుపయోగ భవనాలు ఉన్నాయా. ప్రస్తుతం మీరు ఏఏ భవనాల నిర్మాణాలు చేపట్టి ఉన్నారు మీరు నిర్మాణాలు చేపట్టిన భవనాలకు బిల్లులు అన్ని వచ్చి ఉన్నాయా వచ్చి ఉంటే ఎన్ని బిల్లులు వచ్చాయి ఇంకా ఎన్ని బిల్లులు రావాలి వంటి వివరాల ప్రతిపాదనలను తయారుచేసి త్వరగా సమర్పిస్తే అట్టి ప్రతిపాదనలను శ్రీయుత జిల్లా కలెక్టర్ కు సమర్పించవలసియున్నది అన్నారు. కలెక్టర్ గారి క్యాంప్ ఆఫీస్ కు సంబంధించిన నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన ప్రారంభించాలని. ఆదేశించారు.

# అబ్బాయిలు! ఈ ఒక్క టీ చాలు మీ శుక్రకణానికి సంబంధించిన అన్ని సమస్యలకు పరిష్కారం...!




బార్లీ టీ అనేది జపాన్, కొరియా మరియు తైవాన్ వంటి తూర్పు ఆసియా ప్రాంతాలలో విస్తృతంగా వినియోగించబడే ఒక ప్రసిద్ధ మూలికా పానీయం. బార్లీ గింజలు వేయించి తర్వాత టీ తయారు చేస్తారు. డిస్టిలరీలో, బీరు ఉత్పత్తికి మొలకెత్తిన మరియు ఎండిన బార్లీని మాల్ట్‌గా ఉపయోగిస్తారు. బార్లీ టీ బరువు నిర్వహణ, గ్లూకోజ్ నియంత్రణ మరియు జీర్ణక్రియ మెరుగుదల వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉ ంది. ఇది అధిక ఫైబర్, స్మోకీ వాసన మరియు వేయించిన రుచికి ప్రసిద్ధి చెందింది. బార్లీ టీ తయారీలో ఉపయోగించే బార్లీ గింజలు బీటా–గ్లూకాన్స్, యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్, అరబినాక్సిలాన్, ఫైటోస్టెరాల్స్, టోకాల్స్ మరియు యాంటీ స్టార్చ్ వంటి ముఖ్యమైన పోషకాలను కలిగి ఉన్నాయని ఒక అధ్యయనం చూపిస్తుంది. కాల్చిన టీ యొక్క గొప్పదనం ఏమిటంటే దీనిని వేడి మరియు చల్లని పానీయంగా ఆస్వాదించవచ్చు. అలాగే, తక్కువ కొవ్వు పాలు లేదా తేనెను స్వీటెనర్‌గా చేర్చిన తర్వాత దీనిని తీసుకోవచ్చు. ఈ వ్యాసంలో మీరు బార్లీ టీ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మరియు దుష్ప్రభావాల గురించి తెలుసుకుంటారు. అలర్జీ రినైటిస్‌ను నివారిస్తుంది అలర్జీ రినైటిస్‌ను నివారిస్తుంది పులియబెట్టిన బార్లీ ధాన్యం రసం తాపజనక సైటోకిన్‌ల ప్రభావాన్ని తగ్గిస్తుంది మరియు నాసికా రద్దీ, తలనొప్పి మరియు ముక్కు కారడం వంటి అలెర్జీ రినిటిస్ లక్షణాలకు చికిత్స చేయడంలో సహాయపడుతుందని ఒక అధ్యయనం చూపిస్తుంది. అలెర్జీలకు వ్యతిరేకంగా బార్లీ టీని ఉపయోగించడంపై అనేక అధ్యయనాలు నిర్వహించబడనప్పటికీ, ఇది బార్లీ పులియబెట్టిన రసంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని కనుగొనబడింది మరియు ఈ పరిస్థితికి చికిత్స చేయడానికి తగిన నివారణగా పరిగణించబడుతుంది. పుచ్చకాయ తిన్న తర్వాత నీళ్లు ఎందుకు తాగకూడదో తెలుసా?పుచ్చకాయ తిన్న తర్వాత నీళ్లు ఎందుకు తాగకూడదో తెలుసా? మధుమేహాన్ని నివారిస్తుంది మధుమేహాన్ని నివారిస్తుంది మధుమేహాన్ని నివారించడంలో బార్లీ టీ ఒక అద్భుతమైన రెమెడీ. తక్కువ కేలరీలు మరియు అధిక ఫైబర్ కంటెంట్ కారణంగా టీని చక్కెర పానీయాలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తారు. బార్లీ టీ ఒక అద్భుతమైన యాంటిడిప్రెసెంట్. గుండె నొప్పితో ఏపీ మంత్రి హఠాన్మరణం.. ఈ జాగ్రత్తలు పాటిస్తే గుండె నొప్పి గండం నుండి గట్టెక్కొచ్చు... గుండె నొప్పితో ఏపీ మంత్రి హఠాన్మరణం.. ఈ జాగ్రత్తలు పాటిస్తే గుండె నొప్పి గండం నుండి గట్టెక్కొచ్చు... పురుషుల సంతానోత్పత్తి సమస్యలతో సహాయపడుతుంది పురుషుల సంతానోత్పత్తి సమస్యలతో సహాయపడుతుంది బార్లీ గింజల్లో సెలీనియం అనే ముఖ్యమైన ఖనిజం మరియు యాంటీ ఆక్సిడెంట్ పుష్కలంగా ఉన్నాయి. ఈ ఖనిజం స్పెర్మ్ చలనశీలతను మెరుగుపరుస్తుంది మరియు మెరుగైన ఫలదీకరణం కోసం దాని నాణ్యతను మెరుగుపరుస్తుంది. శరీరంలో తక్కువ సెలీనియం స్థాయిలు పురుషులు మరియు మహిళలు ఇద్దరికీ సంతానోత్పత్తి సమస్యలకు దారితీస్తుంది, అలాగే కండరాల బలహీనత, జుట్టు రాలడం మరియు ఒత్తిడికి దారితీస్తుంది. కోవిడ్ మారితే గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.. కోవిడ్ మారితే గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.. వయసును తగ్గిస్తుంది వయసును తగ్గిస్తుంది పరిశోధనలో, బార్లీ టీ పరీక్షించబడింది మరియు టీ అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. పేగు మైక్రోబయోటాను నిర్వహిస్తుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అందువలన ఒక వ్యక్తి యొక్క జీవితకాలం సుమారుగా పెరుగుతుంది. అదనంగా, ఇది వయస్సుతో పాటు అభిజ్ఞా క్షీణత మరియు ప్రాదేశిక గుర్తింపును ఆలస్యం చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది రోగనిరోధక శక్తిని పెంచుతుంది బార్లీ టీలో పెప్టైడ్ అనే యాక్టివ్ ప్రొటీన్ ఉంటుంది. దీంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బార్లీ టీలోని ఇతర ముఖ్యమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థాలు బీటా–గ్లూకాన్స్ మరియు అరబినాక్సిలాన్. అవి ఎముక మజ్జ కణాలు మరియు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి, ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. వాపును తగ్గిస్తుంది వాపును తగ్గిస్తుంది బార్లీ టీలోని ఫినాలిక్ సమ్మేళనాలు దాని శోథ నిరోధక లక్షణాలకు దోహదం చేస్తాయి. బార్లీలో ఫెరులిక్ ఆమ్లాలు మరియు ఖ–హైడ్రాక్సీబెంజోయిక్ వంటి పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇది శరీరంలోని ఇన్ఫ్లమేటరీ సైటోకిన్‌లను తగ్గించడంలో సహాయపడుతుంది మరియు వాపును తగ్గిస్తుంది. గుండె జబ్బులను నివారిస్తుంది గుండె జబ్బులను నివారిస్తుంది బార్లీ టీలో కార్డియోవాస్కులర్ న్యూట్రీషియన్స్ ఉంటాయి. బార్లీ టీలో విటమిన్లు (ం, అ, ః1 మరియు ఇ), ఫ్లేవనాయిడ్లు (సపోనిన్) మరియు అమైనో ఆమ్లాలు (ట్రిప్టోఫాన్) ఉన్నాయి, ఇవి గుండె జబ్బులను నివారించడంలో సహాయపడతాయి. ఇంకా, బార్లీ గింజలలోని బీటా–గ్లూకాన్ గుండె జబ్బులను నివారించడంలో సహాయపడే కొవ్వు పరిమాణాన్ని తగ్గిస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది రక్తపోటును నియంత్రిస్తుంది బీటా–గ్లూకాన్ ఒక కరిగే డైటరీ ఫైబర్. ఇది గుండె జబ్బులు మరియు అధిక రక్తపోటుపై సానుకూల ప్రభావం కోసం విస్తృతంగా ప్రసిద్ధి చెందింది. ఈ పోషకం సిస్టోలిక్ మరియు డయాస్టొలిక్ రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది మరియు రక్తపోటును తగ్గిస్తుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది


# బన్నీని ఆకాశానికెత్తేస్తున్న హిందీ మీడియా!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప: ది రైజ్ డిసెంబర్ లో విడుదలైంది. అప్పటి నుండి ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద తిరుగులేని హవా సాగిస్తూనే ఉంది. ౹ు లో విడుదలైనా ఈ చిత్రం ప్రేక్షకులను థియేటర్ లకు పదే పదే రప్పించడం కొనసాగించింది. పుష్ప మొత్తం కలెక్షన్లు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడు థియేటర్లలో తొమ్మిది వారాల రన్ తర్వాత ఈ సినిమా హిందీ వసూళ్ల హవా తగ్గిందని సమాచారం.చపుష్ప: ది రైజ్ – పార్ట్ 1 బాక్సాఫీస్ పుష్ప థియేటర్ ఫుట్ పాల్స్ పరంగా సూర్యవంశీని ఫాలో చేసిందని తెలిసింది. తాజా బాక్సాఫీస్ రిపోర్ట్ ని పరిశలిస్తే.. పుష్ప: ది రైజ్ ఒక నెల ముందు విడుదలైన అక్షయ్ కుమార్ నటించిన సూర్యవంశీతో పోల్చి చూడగా... థియేటర్ ఫుట్ ఫాల్స్ లో కొలమానాలు కనిపించాయట. రెండవ లాక్డౌన్ తర్వాత తెరపైకి వచ్చిన మొదటి బిగ్ టికెట్ బాలీవుడ్ ఎంటర్ టైనర్ అయిన సూర్యవంశీ 11 మిలియన్ ఫుట్ ఫాల్ లను నమోదు చేయగా.. ఒక నెల తర్వాత స్క్రీన్ లలోకి వచ్చిన పుష్ప: ది రైజ్ 13.10 మిలియన్ ఫుట్ ఫాల్స్ రికార్డ్ చేసింది.అక్షయ్ కుమార్ నటించిన సూర్యవంశీ భారీ వసూళ్లను రాబట్టినా బాక్సాఫీస్ వద్ద 196 కోట్లు మాత్రమే వసూలు చేయగలిగింది. పుష్ప: ది రైజ్ హిందీలో డబ్ అయిన చిత్రం. అయినా 107.03 కోట్లు వసూలు చేసింది. కలెక్షన్ల పరంగా పుష్ప ఇప్పటికీ సూర్యవంశీ కంటే చాలా వెనుకబడి ఉన్నా ఒక అనువాద చిత్రానికి ఇది చాలా పెద్ద మొత్తం.మంచి వినోదాత్మక సినిమా ఎల్లప్పుడూ క్రౌడ్ పుల్లర్ గా ఉంటుంది అనేదానికి పుష్ప చక్కని నిదర్శనం అని బాలీవుడ్ క్రిటిక్స్ పొగిడేస్తున్నారు. ఈ ఏడాదిలో సూర్యవంశీ తర్వాత 'పుష్ప' ది బెస్ట్ అనిపించిన సినిమా. వసూళ్లను సాధించడంలో ఇప్పుడు బన్నీని బాలీవుడ్ అగ్ర హీరోలతో పోలుస్తున్నారు. ముఖ్యంగా ఉత్తరాది మీడియా బన్నీని ఆకాశానికెత్తేస్తోంది.

# ఆ సినిమాలకు 'భీమ్లా నాయక్' బిగ్ స్ట్రోక్ తప్పదా?

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా చిత్రం 'భీమ్లా నాయక్' . మలయాళ సూపర్ హిట్ ఫిల్మ్ 'అయ్యప్పనుమ్ కోషయుమ్' ఆధారంగా ఈ మూవీని తెలుగులో రీమేక్ చేశారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ డైలాగ్స్ స్క్రీన్ ప్లే అందించిన ఈ చిత్రాన్ని 'అప్పట్లో ఒకడుండేవాడు' ఫేమ్ సాగర్ కె. చంద్ర తెరకెక్కించారు. మలయాళ వెర్షన్ తో పోలిస్తే తెలుగులో భారీ మార్పులు చేసినట్టుగా కనిపిస్తోంది. టీజర్ లో పవన్ రానా మధ్య మాటల యుద్ధం..




అరేయ్ డానీ బయటికి రారా నా కొడకా .. అంటూ పవన్ చెప్పిన డైలాగ్ లు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.ఇందులో భాగంగానే రానా పాత్రని విలన్ గా మార్చినట్టుగా తెలుస్తోంది. ఈ ఇద్దరి మధ్య పవర్ డ్యూటీ.. ఈగో వంటి కారణాల వల్ల వైరం నెలకొనడం.. ఆ తరువాత క్రమంలో అంటే సినిమా ఎండ్ లో రానా రియలైజ్ అయి మారిపోవడం వంటివి తెలుగు వెర్షన్ లో ప్రధాన భూమికని పోషించనున్నాయని గత కొన్ని నెలలుగా వార్తలు వినిపిస్తున్నాయి. నిత్యామీనన్ సంయుక్త మీనన్ హీరోయిన్ లుగా నటించిన ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా నటిస్తుండగా రానా లోకల్ లీడర్ గా పవర్ ఫుల్ పాత్రలో డానియెల్ శేఖర్ గా కనిపించనున్నారు.గత కొన్ని నెలలుగా ఈ మూవీ రిలీజ్ వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ రిలీజ్ ని ఫైనల్ గా ఫిబ్రవరి 25కు ఫిక్స్ చేశారు. దీంతో ఈ మూవీ ప్రమోషన్స్ ని చిత్ర బృందం ఇప్పటికే ప్రారంభించేసింది. 'వకీల్ సాబ్' తరువాత పవన్ నుంచి వస్తున్న మాసీవ్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఇది. దీంతో ఈ మూవీ పై సహజంగానే అంచనాలు ఏర్పడ్డాయి. పవన్ – రానాల తొలి కలయికలో వస్తున్న సినిమా కావడం కూడా దీనిపై భారీ క్రేజ్ ఏర్పడింది. ప్రీమియర్స్ కి కూడా భారీ క్రేజ్ ఏర్పడటంతో టికెట్స్ రికార్డు స్థాయిలో బుకింగ్ అవుతుండటం గమనార్హం. ఇదిలా వుంటే ఈ మూవీ కారణంగా మార్చి 4కు మారిన సినిమాలకు మరోసారి 'భీమ్లా నాయక్ ' కారణంగా బిగ్ స్ట్రోక్ తప్పదని తెలుస్తోంది. ఫిబ్రవరి 25న విడుదలకు సిద్ధమవుతున్న ఈ మూవీకి తొలి రోజు భీభత్సమైన టాక్ వస్తే దాని ప్రభావం రెండు మూడు వారాల వరకు వుంటుందని చెబుతున్నారు.మార్చి 11న 'రాధేశ్యామ్' రిలీజ్ కాబోలోంది. అప్పటి వరకు బాక్సాఫీస్ వద్ద 'భీమ్లా నాయక్ ' ప్రకంపణలు ఆగవని చెబుతున్నారు. ఇదే నిజమైతే మార్చి 4న విడుదల కు సిద్ధమవుతున్న చిత్రాలకు ఇబ్బందులు తప్పవని తెలుస్తోంది. 'భీమ్లా నాయక్' క్రేజ్ కారణంగా ఆ తరువాత వచ్చే సినిమాలకు ఎగ్జిబిటర్లు థియేటర్లని కేటాయించడం కష్టమే. 'రాధేశ్యామ్' రిలీజ్ వరకు అన్ని థియేటర్లలోనూ 'భీమ్లా నాయక్' సందడే కనిపిస్తుందని మిగతా చిత్రాలకు పెద్దగా స్కోప్ వుండదని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.


# బిడ్డ కోసం ఎదురు చూస్తున్న హీరోయిన్

తరుణ్ నటించిన సోగ్గాడు సినిమా తో నటిగా పరిచయం అయిన సంజన గల్రానీ కేవలం తెలుగు లోనే కాకుండా తమిళం.. కన్నడం మరియు ఇతర భాషల్లో కూడా నటించింది. తెలుగు లో స్టార్ డమ్ దక్కించుకోలేక పోయిన ఈ అమ్మడు ఇతర భాషల్లో ఆకట్టుకుంది. హీరోయిన్ గా వరుస సినిమాల్లో నటించినా కూడా స్టార్ డమ్ దక్కించుకోలేక పోయింది. హీరోయిన్ గా వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ కెరీర్ ఇన్నాళ్లు కొనసాగిస్తూ వచ్చింది.నటిగా బిజీగా ఉన్న సమయంలోనే డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయ్యి కొన్నాళ్ల పాటు సంజన జైల్లో కూడా ఉంది. ఆమె జైలు నుండి బయటకు వచ్చిన



వెంటనే పెళ్లికి సిద్దం అయ్యింది. వైవాహిక జీవితం చాలా సంతోషంగా ఉందంటూ పలు సందర్భాల్లో ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. కొన్నాళ్ల క్రితం సంజన తన భర్తకు విడాకులు ఇవ్వబోతున్నట్లుగా ప్రచారం జరిగింది. ఆ ప్రచారం కేవలం పుకార్లే అంటే తేల్చి చెప్పింది.విడాకుల విషయాన్ని కొట్టి పారేసిన సంజన వెంటనే తాను గర్భవతి అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. తల్లి కాబోతున్నట్లుగా సంజన ప్రకటించిన నేపథ్యంలో ఇండస్ట్రీలోని ఆమె సన్నిహితులు మరియు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమయంలోనే ఆమె గర్భవతిగా సరికొత్త అనుభూతిని ఆస్వాదిస్తున్నట్లుగా మీడియా సన్నిహితులతో చెప్పుకొచ్చింది.తాజాగా ఆమె స్పందిస్తూ.. తన బిడ్డ కోసం ఎదురు చూస్తున్నట్లుగా చెప్పుకొచ్చింది. అనేక మంది మహిళలు తమ ప్రసవం వరకు కూడా తమ పనులు తాము చేసుకుంటూ శ్రమిస్తూ ఉంటారు. కనుకనేను కూడా ప్రసవం అయ్యే వరకు కూడా కష్టపడుతాను అంటూ చెప్పుకొచ్చింది. నా బిడ్డ కోసం చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను.. నేను నా జీవితం మొత్తం నా బిడ్డ కోసం అంకితం ఇవ్వాలని భావిస్తున్నాను.ప్రభాస్ బుజ్జిగాడు సినిమాలో నటించిన ఈ అమ్మడు మళ్లీ నటించాలనే ఆసక్తితో కూడా ఉన్నట్లుగా చెప్పుకొచ్చింది. కాని డ్రగ్స్ కేసు కారణంగా ఈమె సినిమా ఆఫర్లు చాలా వరకు తగ్గాయి. తల్లి అయిన తర్వాత మళ్లీ ఏమైనా ఆఫర్లు వస్తాయేమో చూడాలి. నటిగా జీవితాంతం కొనసాగాలని కోరుకుంటున్నట్లుగా గతంలో చెప్పుకొచ్చిన సంజన సెకండ్ ఇన్నింగ్స్ ను మొదలు పెట్టి అన్ని సౌత్ భాషల్లో ప్రయత్నాలు చేసే అవకాశాలు ఉన్నాయి.

# అప్పుడు నా గుండె జారినంత పనైంది.. ఆ విషయంలో డౌట్ లేదు.. కానీ ఆఖరికి ఇలా!



ఐపీఎల్–2022 మెగా వేలంలో అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా ఇషాన్ కిషన్ చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. రిటెన్షన్‌లో భాగంగా ఇషాన్‌ను వదిలేసిన ముంబై ఇండియన్స్ వేలంలో మాత్రం ఏకంగా 15.25 కోట్లు ఖర్చు చేసి అతడిని సొంతం చేసుకుంది. మిగతా జట్లతో పోటీ పడి మరీ ఇషాన్‌ను దక్కించుకుంది. ఈ క్రమంలో క్యాష్ రిచ్ లీగ్ వేలంలో అత్యధిక ధరకు అమ్ముడుపోయిన రెండో భారత ఆటగాడియా అతడు రికార్డు నెలకొల్పాడు.ఈ విషయం గురించి ఇషాన్ కిషన్ టైమ్స్ ఆఫ్ ఇండియాతో మాట్లాడుతూ.. వేలం జరుగుతున్న వేళ తన మనసులో చెలరేగిన అలజడి గురించి చెప్పుకొచ్చాడు. "ముంబై కచ్చితంగా నన్ను కొనుగోలు చేస్తుందని తెలుసు. ఆ విషయంలో నాకు అస్సలు సందేహం లేదు. అయితే, ధర పెరుగుతున్న కొద్దీ నాలో ఆందోళన మొదలైంది. మంచి జట్టును తీర్చిదిద్దుకోవాలంటే ముంబై డబ్బు వృథా చేయకుండా ఉండాలి. కానీ నా కోసం ఇతర జట్లు పోటీ పడటంతో ఒక్కసారిగా ధర పెరిగిపోయింది. ఆ సమయంలో నా గుండె జారినంత పనైంది" అని పేర్కొన్నాడు.ఇక ముంబై తనను కొనుగోలు చేయడం వెనుక కారణం గురించి చెబుతూ... "వాళ్లకు నా గురించి, నా ఆట గురించి తెలుసు. నా ఫ్రాంఛైజీ ఎలా పనిచేస్తుందో నాకు తెలుసు. ఎందుకంటే నేనూ ఆ కుటుంబంలో ఓ సభ్యుడినే. నాకు బయటకు వెళ్లడం ఏమాత్రం ఇష్టం లేదు. నాలుగేళ్లుగా ఈ జట్టులోని సభ్యులతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. మేము ట్రోఫీలు గెలిచాం. ఒకరికోసం ఒకరం నిలబడ్డాం. అందుకే వేరే జట్టుకు వెళ్లాలంటే నా మనసు అంగీకరించదు. అదృష్టవశాత్తూ నా జట్టులోకి తిరిగి వచ్చేశాను" అని ఇషాన్ కిషన్ ఆనందం వ్యక్తం చేశాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**